నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 13 ఆగస్టు 2023 1


## ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డుకు ఎంపికైన ఏసీపీ జితేందర్‌రెడ్డి



**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఏసీపీ ఎం.జితేందర్‌రెడ్డి కేంద్ర హోం మంత్రి ఉత్తమ దర్యాప్తు అధికారిగా ఎంపికయ్యారు. 2020లో హన్మకొండ ఏసీ పీగా విధులను నిర్వహించిన సమయంలో ఏసీపీ జితేందర్‌రెడ్డి హన్మకొండ రాంనగర్ ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసి హతమార్చిన కేసులో ఉత్తమంగా దర్యాప్తుచేయడంతో నిందితుడికి యావ జ్జీవ కారాగార శిక్ష విధించ డం జరిగింది. ఇందుకు 2023 సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం జితేందర్ రెడ్డి యూనియన్ హోంమినిస్టర్ ఉత్తమ దర్యాప్తు అధికారిగా అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవార్డుకు ఎంపికైన జితేందర్‌రెడ్డిని వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ అభినందించారు.

# వైన్‌షాపులకు క్యూ..



## ✦ దరఖాస్తుల పెరుగుదల రూ.29 కోట్ల ఆదాయం
## ✦ 18న తుది గడువు, 21న లక్కీ డ్రా ...

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు ఎక్సైజ్ జిల్లాల్లో 294 వైన్స్ షాపులుండగా, శనివారం నాటికి 1,461 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షల దరావత్తును వ్యాపారులు చెల్లించారు. ఉమ్మడి జిల్లాలో వైన్ షాపులకు సంబంధించి శనివారం నాటికి రూ.29.22 కోట్ల ఆదాయం దరావత్తు సొమ్ముగా సమకూరింది. దరఖాస్తులు ఈనెల 18 వరకు స్వీకరించనుండడంతో దరఖాస్తులు గతం లో కంటే భారీగా పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఈనెల 21న వైన్‌షాపులకు సంబంధించి ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో షాపు లను కేటాయించనున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదుఎక్సైజ్ జిల్లాల్లో దరఖాస్తుల సంఖ్య ఇప్పుడి ప్పుడే పెరుగుతుంది. శనివారం నాటికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 294 వైన్‌షాపులకుగాను 1,461 దరఖాస్తులు వచ్చాయి. మరో ఆరు రోజులపాటు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశముండడంతో దరఖాస్తులు భారీగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. జిల్లా స్థాయిలో ఎక్సైజ్ అధికారులు దరఖాస్తులు చేసు కోవడానికి ప్రత్యేకఏర్పాట్లు చేశారు. ఈనెల18వ తేదీ నాటి వరకు దరఖాస్తులను ఎక్సైజ్ అధికారులు స్వీకరించనున్నారు. హన్మకొండ జిల్లాలో 65 షాపులకుగాను 657 దరఖాస్తులు రాగా రూ.13.14 కోట్ల ఆదాయం వచ్చింది. వరంగల్‌లో 63 షాపులకుగాను 222 దరఖాస్తులు, రూ.4.44 కోట్లు, జనగామ జిల్లాలో 47 షాపులకు 145 దరఖాస్తులు, రూ.2.90 కోట్లు, భూపాలపల్లి జిల్లాలో 60షాపులు,114దరఖాస్తులకు రూ. 2.28 కోట్లు, మహబూబాబాద్ జిల్లాలో 59 షాపులకు 323 దరఖాస్తులు రూ.6.46 కోట్లఆదాయం సమకూరింది. హన్మకొండ జిల్లాలో 4 వైన్ షాపులకు ఇప్పటికీ ఒక్క దరఖాస్తు రాలేదు. మహబూబాబాద్ జిల్లాలోనూ 3 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం. చివరి గడువుకు సమయం ఉండడంతో దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

### 21న లక్కీడ్రా...

వైన్‌షాపులకు దరఖాస్తు చేసుకున్న వ్యాపారులకు ఈనెల 21న జిల్లా కలెక్టర్‌ల సమక్షంలో లక్కీడ్రా తీయడం ద్వారా షాపులను వ్యాపారులకు కేటాయించనున్నారు. ఈ మేరకు ఆయాజిల్లాల్లో ఎక్సైజ్‌అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# అన్నివర్గాల సంక్షేమ పథకాల అమలుకు సీఎం కేసీఆర్ పెద్ద పీట

**నియోజకవర్గంలోని 300 కుటుంబాలకు రూ. 3 కోట్లతో బీ.సీ బంధు**

**రాష్ట్రంలో 14 బీసీ కులాలు ఆర్థికంగా అభివృద్ధి**

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన బీసీ కుల వత్తుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు అని కులవృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు ప్రతి పల్లె స్వయం సమృద్ధి సాధించి పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలనే నానుడిని నిజం చేస్తున్నాయి అన్నారు. ఇదే క్రమంలో వెనుకబడిన కుల వత్తులను బలోపేతంచేసేందుకు బీసీ బంధు పథకం మరింత ఉపయోగపడుతుంది అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల గ్రాంట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం ఎంతో సంతప్తినిచ్చింది అన్నారు. వత్తిని నమ్ముకుని ఆధారపడ్డ కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం అన్నారు. గతంలో కూడా ఆర్థిక సాయం ఇచ్చేవారు కాకపోతే అది అప్పుగా ఇచ్చేవారు. దానికిబ్యాంకుల చుట్టూ తిరిగి షూ్యరిటీ పెట్టి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది అనిఇప్పుడు ఎలాంటి షఉ్యరిటీ లేకుండానే ఉచితంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీసీ కులాల్లో అన్ని కులవృత్తులను సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారు. ముదిరాజు, బెస్త, గీత కార్మికులు, నాయి బ్రాహ్మణులు, గౌడ్, యాదవ సోదరులు ఇలా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారు అన్నారు. వత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఆయా వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కల్పిస్తున్నది అని అన్నారు. తెలంగాణకు పూర్వం కేవలం 19బీసీ గురుకులాలు, 7580 విద్యార్థులు ఉంటే, నేడు 310బీసీ గురుకులాల్లో 2022-23లో 33స్కూళ్లను, 15 డిగ్రీకాలేజీలు నూతనంగా ఏర్పాటు చేసి, పాతవాట్లో 119 జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేసాం అని అన్నింట్లో కలిపి 1,81,880 విద్యార్థులు ఉన్నారు అ న్నారు. గత పాలకులకు రాని ఆలోచన, గత పాలకులు చేయని సంక్షేమం మన ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నారన్నారు. కుల వత్తులను కాపాడి వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకు బిసి కులవృత్తిదారులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయపథకం బ్యాంకుల ద్వారా షఉరిటీ, గ్యారెంటీ లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నేరుగా లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కుల పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం అన్నారు.

ముఖ్యమంత్రి బీసీ కుల వృత్తిదారులకు చేయూత అందించాలనే ఉద్దేశంతో నాయి బ్రాహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంటు, గొల్ల కురుమలకు గొర్రెలపంపిణీ కార్యక్రమం చేపట్టారు అన్నారు. నేతన్నలకు 50 శాతం సబ్సిడీతో నూలు, వారు నేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసే చేనేత మిత్ర కార్యక్రమం చేపట్టాం అని అన్నారు. మత్స్యకారుల కోసం నీటి వనరులలో ఉచిత చేప పిల్లలు పంపిణీతో పాటు 600 కోట్ల రూపాయలు వ్యయం చేసి మత్స్యకారులకు లూనాలు, మోపెడ్ల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. గీత కార్మికులకు చెట్ల పన్ను, పాత బకాయిల రద్దు, చేసి సొసైటీల పునరుద్ధరణ చేసిందన్నారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో మొత్తం 330 రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉండగా ప్రస్తుతం 1012 ఏర్పాటు చేసుకున్నాము అన్నారు. ప్రతి ఒక్క మండలంలో ఒక బీసీ, ఒక ఎస్సీ మరియు ప్రతి నియోజకవర్గానికి ఒక మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ ,అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీఓ రమేష్, జీడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీవెల్ఫేర్ డిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, రైతుసమితి కోఆర్డినేటర్లు, వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఆపదవస్తే నిలబడే ఏకైక పార్టీ సీపీఎం

**సీపీఎం జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి**

**పేద గుడిసెవాసులకు పార్టీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ**

**నవతెలంగాణ-మట్టెవాడ**

ఇటీవల వరంగల్ నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పేదల బతుకులు కాకవికలమయ్యాయని పేదలను పాలకులు పట్టించుకోకపోయినా సీపీఎం పార్టీ పేదల పక్షాన నిలబడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ముక్కెర రామస్వామి అన్నారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కరీమాబాద్, మల్లుస్వరాజ్యంనగర్, (రాజీవ్ గృహకల్ప) వరద బాధితులకు సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 200 కుటుంబాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన బియ్యం పంపిణీ చేశారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ పాల కులు, ప్రతిపక్షనాయకులు, ముంపుకుగురైన వరద బాధితులను పట్టించుకోక పోయినా సీపీఎం పార్టీ పేదలకు అండగా నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా, నిరాశ్రయులైనా పేదల పక్షాన నిలబడి పోరాటం చేసి పేదలకు సాయం చేసే విధంగా పోరాటాలు చేస్తూ పేదలను ముందుండి నడిపిస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల వచ్చిన వర్షాల కారణంగా వరంగల్ జిల్లాలోని మల్లు స్వరాజ్యంనగర్‌లో ప్రజలు తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని మానవతా దృక్పథంతో పార్టీ జిల్లా కమిటీ వరద బాధితులకు అందించేందుకు 4 క్వింటాళ్ల బియ్యం అందించిందన్నారు. వరదల సమయంలో కాలనీవాసులకు అండగా నిలబడుతూ సురక్ష ప్రాంతాలకు తరలించి వరద బాధితులకు భోజన సదుపా యాలు కూడా సమకూర్చడం జరిగిందని తెలిపారు.

పేదలు కష్టాల్లో ఉన్నా, బాధల్లో ఉన్నా సీపీఎం పార్టీ పాలుపంచుకుంటుందని, సీపీఎం నాయకులు పేదల కోసమే ఎల్లవేళలా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గున్నాల ప్రభాకర్, ఎండి.సాజియా, ఉపేందర్, దివ్య, మధుకర్, మల్లయ్య, ఇస్మాయిల్, రతన్, యాకుబ్ పాషా, శీను, సరిత, జుబేదా, స్వరూప, జహీదా తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలిచ్చే తీర్పుకు నేను సిద్ధం

**నాకిది కేసీఆర్, నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన బిక్ష**

**ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

నియోజక వర్గ ప్రజలే దేవుళ్ళు..నియోజక వర్గమే నా దేవాలయం... ఇంతటి స్థాయి అక్కడ కేసీఆర్... ఇక్కడ నియోజక వర్గ ప్రజలు పెట్టిన బిక్షని, ప్రజలిచ్చే తీర్పుకు తాను సిద్ధంగా ఉన్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. వెనుక బడిన తరగతుల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపల్లి, చిల్పూర్, జాఫర్‌ఘడ్, లింగాలఘన్‌పూర్, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల బడుగు బలహీనర్గాలకు చెందిన 205 మందికి లబ్ధిదారులు కులవృత్తులపై ఆధారపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1 లక్షా ఆర్థిక సాయం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవనోపాధి పొందే వారికి ఈ సాయం ఎంతో భరోసానిస్తుందని, అన్నీ సంక్షేమ పథకాలతో పాటు సీఎం కేసీఆర్ కులవృత్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, దళిత బంధు గతంలో వంద యూనిట్లు మంజూరైతే, మరో 1100 మందికి దళిత బంధు అందజేస్తామన్నారు. నాకే.. అంటే కాదని, నామీద పోటీ పడడానికి ఎవ్వరొచ్చినా తాను సిద్ధంగా ఉన్నానని, నా బలం, నా బలగం నియోజకవర్గ ప్రజలే, కష్టపడి చదివి డాక్టర్‌నైనా వ్యక్తిగతమని, ప్రజాశీర్వాదంతో ఎమ్మెల్యేనైనాని చివరి శ్వాస వరకు కొట్లాడుతానని, సంక్షేమాభివృద్ధి రంగంలో ముందు ఉంచుతానన్నారు. 119 నియోజకవర్గాల్లో ఎక్కడాలేనితీరులో 146గ్రామాలు తిరుగుతూ అదే గ్రా మంలో పల్లెనిద్రపేరిట ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ, రచ్చబండ కార్యక్ర మంతో ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ, నివేదికలను సీఎంకు అందజేస్తున్నానని తెలిపారు.

ఈకార్యక్రమంలో డిప్యూటీ రాంరెడ్డి, ఆర్డీఓ రామ్మూర్తి, ఎంపీపీ కందుల రేఖ, బొమ్మకట్టి సరితాబాలరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తాటికొండ సురేష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, పోలెపల్లి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు మారెడ్డి గణేష్, నాగిల రమేష్ యాదవ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దుర్మార్గాలు మానుకోవాలి

**పేదల ఇళ్ల స్థలాలను అడ్డుకోవద్దు**

**పేదల ఓట్లు అవసరం లేదా..?**

**మానుకోట పేదలపై ఎందుకి నిర్బంధం..?**

**స్పెషల్ ఆఫీసర్‌తో విచారణ జరిపించాలి**

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య**





**నవతెలంగాణ-మహబూబాబాద్**


మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలుఇవ్వకుండా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యేకు పేదల ఓట్లు అవసరం లేదా ఎమ్మెల్యే దుర్మార్గాలు మానుకోవాలని ప్రభుత్వ భూములు పై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం మహబూ బాబాద్ పట్టణంలో పెరుమాళ్ళ జగన్నాథం భవన్లో నిర్వహించిన విలే కరుల సమావేశంలో నాగయ్య మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 22 జిల్లాలలో పేదలు దళిత గిరిజనులు ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకోగా సీఎం కేసీఆర్ సర్వే నిర్వహించి పట్టాలుఇవ్వాలని ఆదేశించారని మానుకోటలో మాత్రం ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటున్నారని నాగయ్య విమర్శించారు. వరంగల్‌లో జక్కలొద్ది భూములలో ఏడాదిపాటు పోరాటాలు నిర్వహించారని ప్రభుత్వ భూములు పేదలు వేసుకున్న గుడిసెలకు తహసిల్దారు వచ్చి సర్వే నిర్వహించి పేర్లు రాసుకొని ఇళ్ల స్థలాలు పట్టాలివ్వడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మహబూబాబాద్‌లో మాత్రమే పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్లస్థలాలు ఇవ్వొద్దని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని విమర్శించారు. కొరవి రహదారిలో పేదలు సుమారు 30 ఎకరాల్లో గుడిసెలు వేసుకున్నారని, 5000 మంది గుడిసెలు వేసుకోగా ప్రభుత్వ యంత్రాంగం పోలీసులు కలిసి ఏడుసార్లు దాడి చేసి గుడిసెలు కూల్చివేశారని,150 మంది పేదలపై బైండోవర్ కేసులు 20 మందిపై నాన్ బెయిల్ కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టి జైలుకు పంపారని చిన్నపిల్లలు చంటి పిల్లలు బోరునా విలపిస్తున్న అధికార యంత్రాంగం కనికరించకుండా జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు పేదల ఓట్ల అవసరం లేదా అని ప్రశ్నించారు. పేదలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీపై తాము సీఎం కేసీఆర్‌కు సీసీఎల్ఏకు ఫిర్యాదు చేశామని తెలిపారు. మానుకోట ప్రభుత్వ భూములపై ప్రత్యేక అధికారులతో విచారణ చేయిస్తామని అధికారులు హామీఇచ్చినట్లు తెలిపారు. పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ బాబా గుట్ట వద్ద ప్రభుత్వ భూమిని ఆరు ఎకరాలు స్వాధీనం చేసుకొని బోర్డు పెట్టినందుకు కలెక్టర్ శశాంక్ కు నాగయ్య అభినందనలు తెలిపారు. ఇతర ప్రభుత్వ భూములపై కూడా విచారణ నిర్వహించి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ప్రయోజనాలకు పేదలకు పంచాలని కోరారు. ఎమ్మెల్యే ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని, ఎమ్మెల్యేతో పాటు ఆ పార్టీ నాయకులు కూడా మునిగిపోవడం ఖాయమని తక్షణమే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు స్పందించాలని పేదల ఇండ్ల స్థలాలకు అడ్డుపడవద్దని సూచించారు. పేదల భూములు దక్కనట్లయితే రాజ్యాంగపరంగా పోరాడుతామని, అవసరమైతే కోర్టు నాశ్రయిస్తామని ఎంతకైనా తెగిస్తామని నాగయ్య స్పష్టం చేశారు.

ఈ సమా వేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, కందునూరి శ్రీనివాస్, ఆంగోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చేనేత నడక ర్యాలీలో నగర మేయర్, తూర్పుఎమ్మెల్యే

**నవతెలంగాణ-మట్టెవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వరంగల్ జిల్లా చేనేత,జౌళిశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కొత్తవాడలో ఏర్పాటు చేసిన చేనేత నడక ర్యాలీ లో స్థానిక శాసన సభ్యులు నన్నపునేని నరేందర్‌తో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి కమ్యూనిటీ హల్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల స్టాల్ ను పరిశీలించిన వారి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు ప్రభుత్వం చేనేతకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరించారు. నిర్వాహకులు మేయర్, ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి మేమెంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి రాఘవరావు, డిఓ బొట్టు వెంకటేశ్వర్లు, సుదీర్ సునీత హైమవతి, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ యెలుగం రవిరాజ్, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పంతా గాని శ్రీనివాస్, యేలుగం పెద్ద భద్రయ్య, చిన్నభద్రయ్య, చిన్న కొమురయ్య,కొలిపాక మదనయ్య, అడిగోప్పు సంపత్ కూచన ఓదెలు, సంపత్, గుత్తికొండ తిరుపతి, యెలుగం శ్రీనివాస్, చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్ కుమార్, శామంతుల శంకర్, లింగం కోడూరి రమేష్, ఆకునూరి జయరాం తదితరులు పాల్గొన్నారు.






## గ్రూప్ -2 పరీక్షలు వెంటనే వాయిదా వేయాలి

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు**

**నవతెలంగాణ-హన్మకొండ**

బహుజన్ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా వేయాలని కేసీఆర్ మొండి వైఖరిని నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా వేయాలని సత్యాగ్రహ దీక్షకు పూనుకుంటే ఆ దీక్షను భగ్నం చేసే ఉద్దేశంతో ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ ఇంటిని రాత్రి 9 గంటలకే పోలీస్ అధికారులతో చుట్టుముట్టి గహనిర్బంధం చేయడం సిగ్గు చేటని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గృహ నిర్బంధాన్ని నిరసిస్తూ హనుమకొండ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు ఆధ్వర్యంలో హనుమకొండలోని సెంట్రల్ లైబ్రరీ నుండి నిరుద్యోగ యువతీ యువకులతో సర్కిల్ వరకు గ్రూప్ 2 ను వాయిదా వేయాలని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్రూప్-2లో 73శాతం వరకు సిలబస్ చేంజ్ అయిందని ఆ చేంజ్ అయిన సిలబస్ ఇంకా ప్రాపర్ గా బుక్స్ అందుబాటులోకి రాలేదు, ఆ ప్రాపర్ బుక్స్ కోసం ఇప్పటివరకు వెయిట్ చేస్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు ఐదు నెలల ముందు మీరు ఎగ్జామ్ డేట్ ఇచ్చారు కానీ మాకు ఇప్పుడిప్పుడే సిలబస్ కి సంబంధించిన బుక్స్ అందుబాటులోకి వచ్చాయి సిలబస్ కి క్లాసెస్ కి టైం ఉండట్లేదు అంతేగాకుండా కంటిన్యూగా ఈనెల 23 వరకు గురుకుల ఎగ్జామ్స్ ఉన్నాయని దాని తర్వాత తక్కువ సమయం ఉంది ఆ తక్కువ సమయంలో కరెంట్ అఫైర్స్ ఎలా పూర్తి చేయాలి గ్రూప్ 2 ఎగ్జామ్స్ కి ఎలా ప్రిపేర్ కావాలి అని చాలా కష్టమవుతుంది అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు కాబట్టి నిరుద్యోగుల భవిష్యత్తుని దష్టిలో ఉంచుకొని టి ఎస్ పి ఎస్ సి చైర్మన్ వెంటనే గ్రూప్-2 వాయిదా వేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. సత్యాగ్రహ దీక్ష చేస్తున్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ని గ్రుహ నిర్బంధం చేయడం సిగ్గు చేటన్నారు. గ్రూప్-2 ఎగ్జామ్ ను వాయిదా వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని శనిగరపు రాజు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జోనల్ మహిళా కన్వీనర్ అడ్లూరి పద్మ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజుల మణి, పరకాల నియోజకవర్గ ఇంఛార్జులు పసుల వినయ్ అంబేద్కర్, అమ్మ సాంబయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి మినాజ్, అధ్యక్షులు బొట్ల నితిన్,లత, రజిత, సోరుపాక అనిల్ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.





## మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన

**మావోల కదలికలపై ఆరా... ఫెర్రీ పాయింట్ల పరిశీలన**

**నవతెలంగాణ-పలిమెల**

గోదావరి పరివాహక ప్రాంతం, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, సరిహద్దుతో ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. పలిమెల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు, పోలీసు సిబ్బంది మరియు వారు చేస్తున్నటువంటి విధులను అడిగి తెలుసుకున్నారు.. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం తో సిబ్బందికి తగు జాగ్రత్తలు మరియు సూచనలు చేశారు. గోదావరి తీరప్రాంత గ్రామాలు, మావోయిస్టులు దాటడానికి అనుకూలంగా ఉన్న గోదావరి ఫెర్రీ పాయింట్లు అయిన సర్వాయిపేట, దమ్మూరు, బూరుగుగూడెం, నీలంపల్లి, బండారిగూడెం, ముకునూర్‌వంటి గ్రామాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి, అలాగే చేపలు పట్టే, పడవలు నడిపే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి కరుణాకర్ గారు మాట్లాడుతూ యువత మావోయిస్టుల ప్రలోభాలకు కావద్దని, వారికి సహకరించవద్దని కోరారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మావోయిస్టుల కార్యకలాపాలకు యువత ఆకర్షితులు కావద్దని, ఉన్నత చ దువులు చద వాలని అన్నారు.ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉంటారని, మావో యిస్ట్ ప్రభావిత గ్రామాల్లో రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చేందుకు ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అదనపు ఎస్పి ఏఆర్ వి.శ్రీనివాస్, కాటారం డీఎస్పీ మోహన్‌రెడ్డి, మహదేవ్‌పూర్ కిరణ్, పలిమెల, తమాషా రెడ్డి పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్ట్

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

రెండు వేర్వేరు సంఘటనల్లో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాలు, తాళం వేసి వున్న షట్టర్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను సిసిఎస్, మట్టెవాడ, సుబేదారి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వీరి నుండి రూ.8 లక్షల విలువైన 9 ద్విచక్ర వాహనాలు, రూ.1.60 లక్ష నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి క్రైమ్ ఎసిపి మల్లయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేసిన పోచమ్మమైదాన్‌కు చెందిన బరిపట్ల సాయి మద్యానికి బానిసై డబ్బు సంపాదించాలనే ఆలోచనతో వరంగల్ పోలీసు కమిషనరేట్‌తోపాటు మహబూబాబాద్ జిల్లాలో పలు పోలీసు స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడడంతో పోలీసులు పలుమార్లు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితుడిపై గతంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ నమోదు చేశారు. నిందితుడు ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో దోపిడికి పాల్పడిన సంఘటనలో పోలీసులు అరెస్ట్‌చేసి జైలుకు పంపారు. నిందితుడు జూన్‌లోనే జైలు నుండి విడుదలయ్యాడు. అనంతరం మరోమారు పార్కింగ్‌చేసి వుంచిన ద్విచక్ర వాహనాలతో పాటు తాళంవేసి వున్న పాన్ షాపులలో చోరీలకు పాల్పడ్డాడు. నిందితుడు మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో మూడు చొప్పున, హన్మకొండ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం చోరీలకు పాల్పడడంతో సుబేదారి, మామునూరు, హన్మకొండ పోలీసు స్టేషన్ల పరిధిలో మూడు తాళం వేసి వున్న పాన్ షాపులలో చోరీలకు పాల్పడ్డారు. మరో సంఘటనలో సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసిన హన్మకొండ దీన్‌దయాళ్ కాలనీకి చెందిన బూకరాజు సందీప్ పబ్లిక్‌గార్డెన్స్ ప్రాంతంలో పార్కింగ్‌చేసి వున్న ఆటోల్లో చిల్లర డబ్బులు దొంగిలించి జల్సాలు చేసేవాడు. 2017 నుండి పోలీసు కమిషనరేట్ పరిధితోపాటు కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ద్విచక్ర వాహనాలు చోరీలకు పాల్పడడంతో పోలీసులు పలుమార్లు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితుడు గత మే నెలలో ఖమ్మం జైలు నుండి విడుదలై మరోమారు వరంగల్, హైదరాబాద్‌లలో తాళం వేసిన 12 షట్టర్లలో చోరీలతో పాటు మూడు ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడ్డాడు. సుబేదారి పరిధిలో 7, రఘునాథపల్లి పరిధిలో 2, మట్టెవాడ, హన్మకొండ, స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక్కొక్కటి చొప్పున చోరీ చేశారు. నిందితుడు హైదరాబాద్ ప్రాంతంలో మూడు ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు పక్కా సమాచారం అందడంతో నిందితులు ఇద్దరూ చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను విక్రయించేందుకు వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలో పోలీసులకు చిక్కారు. వీరిని విచారించగా, చోరీలకు పాల్పడ్డట్టు అంగీకరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన డిసిపి క్రైమ్ మురళీధర్, క్రైమ్ ఎసిపి మల్లయ్య సిసిఎస్ ఇన్స్‌పెక్టర్లు సూర్యప్రసాద్, శంకర్‌నాయక్, మట్టెవాడ, సుబేదారి ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, షుకూర్, సుబేదారి, మట్టెవాడ, సిసిఎస్ ఎస్సైలు సాంబయ్య, నవీన్ కుమార్, సంపత్ కుమార్, బాబురావు, ఏఎస్ఐ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరంలో అదనపు కలెక్టర్ పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయంలో అభిషేకం, పూజల అనంతరం అర్చకులు వారి దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట స్థానిక అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధులు, అధికారులకు తమకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలోని కుమ్మరికుంట భూమిలో శనివారం ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా రావడంతో అధికారులను అడ్డుకున్నారు. ఈసందర్భంగా దళిత మహిళలు తమకు న్యాయం చేయాలని, మమ్మల్ని ప్రభుత్వం అదుకోవాలని మహిళలు, గ్రామస్థులు వేడుకున్నారు. మహాదేవపూర్ మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి మృతులు, గాయపడ్డ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క శనివారం పరామర్శించారు. నిమ్మనగర్ గ్రామానికి చెందిన మామిడి నర్సిరెడ్డి, గుర్తూరు తండా గ్రామానికి చెందిన గుగులోత్ నర్సింహులు ఇటీవలే ప్రమాదంలో గాయపడగా వారిని, ములుగు పట్టణానికి చెందిన ఒజ్జెల లింగన్న ఇటీవల గాయపడగా వారిని సీతక్క పరామర్శించారు. రహీంనగర్ గ్రామానికి చెందిన బానోత్ ఇస్రానాయక్ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని, ముద్దునూరు తండాకు చెందిన బానోత్ రాములు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. ముద్దునూరు తండాకు చెందిన బనోత్ వెంకన్న తల్లీ లావుద్య, జవహర్ లాల్ మాలోత్ వీరమ్మలు ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని, కోడిషల కుంట గ్రామానికి చెందిన స్వాతి, సాట్ల శ్రీను తల్లీ ఇటీవలే వ మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ములుగు మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, స్థానిక సర్పంచ్ అమర్‌సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ సింగ్, వార్డు సభ్యులు జోషి, మోహన్, బాలాజీ, సురేష్ బాలరాజు, రమేష్, యాకూబ్ కొమ్మాలు, పన్న, సక్రు, మహిబ్ సింగ్, శ్యామ్, కారం రాజు, బాబు, రావకృష్ణ, బాలాజీ, అంకుష్, సురేష్, సంపత్‌రావు దిలీప్, యాకూబ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**గణపురం:** మండలంలోని సీతారాంపురం శివారు బంగ్లా పల్లి గ్రామానికి చెందిన మార్నేని వేణుగోపాల్‌రావు మృతి చెందగా మృతుని కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్‌ఛార్జ్ బై రెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, జిల్లా అధికార ప్రతినిధి మూసిన పెల్లి కుమార్‌గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కురి అయిలయ్య వెంకటాపూర్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టే కోళ్ల వెంకటేష్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, చేన్నోజు శ్రీను, సహకార సంఘం డైరెక్టర్ నక్క సదయ్య, అల్లం తిరుపతి, కొండ శంకర్, పలేపు ప్రవీణ్ రావు, జీవన్, గునిగంటి శ్రామిక్, రతన్, అజ్మీరా రమేష్, గుండు నాగరాజు తదితరులు ఉన్నారు.

## వరదలతో విద్యుత్‌శాఖకు అపార నష్టం

మోహన్‌రెడ్డి, విద్యుత్ ప్రాజెక్టు డైరెక్టర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

జులై 26, 27 తేదీలలో ములుగు జిల్లాలో అత్యధిక వర్షపాతం 68 సెంటీమీటర్ల భారీ వర్షాలు కురవడం వలన మండల వ్యాప్తంగా విద్యుత్ శాఖకు అపార నష్టం వాటిల్లిందని విద్యుత్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల వ్యాప్తంగా జరిగిన నష్టంపై ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడారు. మండలంలో వరదల వల్ల అత్యధిక నష్టం జరిగిందని, గుండ్లవాగు ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాలు మాన్‌తండా, కర్లపల్లి, లక్ష్మీపురం అమతండా, మద్దులగూడెం, పాత నాగారం, టప్ప మంచ, ప్రాజెక్ట్‌నగర్, మోట్లగూడెం చివరి వరకు, 10, 50 విద్యుత్ స్తంభాలు, వాగులు పొంగి పొర్లడంతో కొట్టుకుపోయినాయని, రాఘవపట్నం పరిధిలో ఇప్పలగడ్డ, సోమల గడ్డ, రంగాపూర్ 150 స్తంభాలు వాగులో కొట్టుకుపోయినాయని, మండలంలోనే రెండు కోట్ల నష్టం జరిగిందని విద్యు త్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.. పస్రా సబ్ స్టేషన్ పరిధిలోగల 33 కెవి కర్లపల్లి లైను పూర్తిగా దెబ్బతిని విద్యుత్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదకన 24 గంటలనే పూర్తిచేసి ప్రజలకు విద్యుత్తు నిరంతరాయంగా అందే విధంగా చేశామని తెలిపారు . ప్రస్తుతానికి నేటి వరకు 400 విద్యుత్ స్తంభాలను, 34 ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతులు చేశామన్నారు. పస్రా నుండి మేడారం వెళ్ళే 33 కెవి లైన్ విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో, మరమ్మతులు వెంటనే చేపట్టి, 72 విద్యుత్ స్తంభాలను, 24 గంటలలో మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు . . జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో, జిల్లాకు అదనపు అధికారులను పర్యవేక్షించి, పనులు పూర్తి చేయాలని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అధికారులు సీజీఎం కమర్షియల్ ఆఫీసర్ బికం సింగ్, సీఈ కనెక్షన్స్ కేఎస్ గుంట, అధికారులు సర్వే నిర్వహించి వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు, డిఈ మరెడ్డి, డిఈ కనెక్షన్స్ ఎం.హరి ప్రసాద్, ఏడి కిరణ్, ఏడి ఈ శైలేంద్ర కుమార్, ఏఈ ఎం.దేవ్ సింగ్, అనిల్‌రెడ్డి, సబ్ ఇంజనీరింగ్ పస్రా పి.సంపత్‌కుమార్, లైన్‌ఇన్‌సపెక్టర్ డి.రామచంద్రయ్య, లైన్‌మెన్లు సుధీర్‌రెడ్డి, కమలాకర్, కుమారస్వామి, రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మల్లారపు మధునక్క, మాంతి నందు, చింతకుంట్ల సారక్క అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని వడ్లకొండ మదనక్క శనివారం ప్రకటనలో ఆరోపించారు. తనకు రాపెల్లికోట శివారులోని లక్ష్మీపూర్ వద్ద ఎకరం 10 గుంటల భూమికి పట్టా పుస్తకం ఉందని గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు భూమికి సంబంధించి అన్ని రకాల పత్రాలు ఉండి భూమి సాగు చేయడానికి వెళ్లిన తనపై సూరారం గ్రామానికి చెందిన మల్లారపు మదు నక్క, మాంతి నందు, చింతకుంట్ల సారక్క లు ఈభూమి తమదంటూ గొడవకు దిగి గొడ్డలితో నరుకుతామని బెదిరిస్తున్నారని. ఈవిషయంపై మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటివరకు పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు భూమికి సంబంధించి గత 40 సంవత్సరాలుగా తన పేరు మీద ఉన్న పత్రాలు తన వద్ద ఉన్నాయని, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తనకు ప్రాణహాని తలపెట్టడానికి ప్రయత్నిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నట్లు వెల్లడించారు తనకు ఎలాంటి ప్రాణహాని జరిగినా వీరి ముగ్గురిదే బాధ్యత అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## కొండాయిలో ప్రారంభమైన గృహలక్ష్మి సర్వే

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని కొండాయి పంచాయతీ పరిధిలోని దొడ్ల, కొత్తూరు గ్రామాల్లో వరదల దెబ్బతిన్న ఇళ్లు, గహలక్ష్మి దరఖాస్తు దారుల ఇళ్లను పరిశీలించినట్లు తహశీల్దార్ వీరస్వామి శనివారం తెలిపారు. మండలంలో 2718, 12 గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్జీలు వచ్చినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల వారీగా సర్పంచ్‌ల సమక్షంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కుమార్‌లతోపాటు ఇతర శాఖల అధికారులు సైతం సర్వేలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు సతీష్, రమాదేవి, సందీప్, శ్రీనివాసరావు, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు కోవాలనే సంకల్ప బలం ధృఢంగా ఉండాలి: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

చదువుకు పేదరికం అడ్డు కాదని చదువు కోవాలనే సంకల్పబలం ధృఢంగా ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో రూ.19లక్షల 50వేలతో నిర్మించిన డాక్టర్స్ క్వార్టర్స్‌ను, మండలంలోని కొరికిషాల గ్రామశివారులోని కేజీబీవీ గురుకుల ఆశ్రమ పాఠశాలలో రూ.2కోట్ల5లక్షలతో నిర్మించిన ఇంటర్ విద్య తరగతి గదుల భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ గురుకుల పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శైలజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలన్నారు. విద్యాశాఖలో గతంలో కంటే ఈసారి ఎంతో మార్పు జరిగిందని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో సీట్లు లేవనే బోర్డులు దర్శనమిస్తున్నాయని తెలిపారు. కేజీబీవీ గురుకుల ఆశ్రమ పాఠశాల కొరికిశాలలో నిర్మిస్తున్నప్పుడు ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. నేడు ఈపాఠశాల చాలా మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచిందన్నారు. విద్య రంగం పట్ల ముఖ్యమంత్రికి ఒక దూరదృష్టి ఉండటం వల్ల గురుకుల ఆశ్రమ పాఠశాలలు ఎక్కువగా అభివృద్ధి చెందాయన్నారు. సకల హంగులతో కార్పొరేట్ స్థాయికి ధీటుగా గురుకులల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ, ఒక్కో విద్యార్థిపై ఖర్చుకు వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈపాఠశాలను చాలాసార్లు తనిఖీ చేసినపప్పుడు అన్ని విధాలా సకల సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు తనతో చెప్పినట్లు వివరించారు. విద్యార్థులను తమ కన్నా పిల్లలుగా భావించి చూసుకుంటున్న ఉపాధ్యాయ బృందాన్ని



అభినందించారు. అనంతరం మండలంలోని 22 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. తమ పాఠశాలకు ఉన్నత సదుపాయాలు కల్పించినందుకు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, డీఈఓ రాంకుమార్, తహశీల్దార్ రాణి, జడ్పీటీసీ జోరుక సదయ్య, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి రావు, ఎంఈఓ ప్రభాకర్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, సర్పంచ్ ధర్మారావు, రాములు, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, ఎంపీటీసీ రాంచంద్రారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి, వైద్యాధికారులు నాగరాణి, నవత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల నష్టంపై స్పందించని ప్రభుత్వం: ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదలు వచ్చి ప్రాణాలు పోయి పంట నష్టం జరిగి ఆస్తి నష్టం జరిగి రహదారులు దెబ్బతిని 15 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండలంలోని చంద్రు తండా, కర్లపల్లి గ్రామాల్లో వరదల వల్ల ఇండ్లు మునిగిపోయిన బాధితులకు, వరదల వల్ల కొట్టుకుపోయిన పంట పొలాలను పరిశీలించి, జెన్యూన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ, క్లౌడ్ నారద అండ్ అశోక్, రవీందర్ బాబు ల సహకారంతో ఎమ్మెల్యే సీతక్క నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయి ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రతిఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫాంహౌస్ యందు ఉంటూ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా వరద బాధితులకు తక్షణ సాయం అందజేయాలని కోరగా ఇంతవరకు ఎటువంటి నష్ట పరిహారం అందజేయలేదని, అలాగే భారీ వర్షాలు ఉన్నాయని, వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించినా కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నానని, కానీ మీరు మాత్రం కనీసం వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని, వరదల్లో చిక్కుకుని మృతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ.25లక్షలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని, అలాగే వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి 30,000/- రూపాయల తక్షణ సహాయం అందించాలని సీఎం కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధా కర్, మండల ఇన్‌ఛార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రస పుత్ సీతారాంనాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, బీసీసెల్ మండల అధ్యక్షులు పౌడాల ఓం ప్రకాష్, గుండేబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరదల నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

సీపీఎం సీనియర్ నాయకులు అంబాల పోశాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల వల్ల నష్టపోయిన వారికి పరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఎం సీనియర్ నాయకులు అంబాల పోశాలు అన్నారు. శనివారం మండలంలోని పస్రాలో ఎస్సీ కాలనీ వరద బాధితులకు వంట పాత్రలు, ప్లేట్స్, దుప్పట్లు, బట్టలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సాయం చేయడం జరిగింది. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అంబాల పోశాలు మాట్లాడుతూ గత నెల జూలై 26న భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదలు రావడంతో మండలంలోని అన్ని గ్రామాలు వరదల్లో మునిగి ఇండ్లు దెబ్బతిన్నాయని, చాలావరకు ఇండ్లు కొట్టుకు పోయాయి. వరదల్లో కొంతమంది చనిపోవడం జరిగింది, అనేక మంది రైతులు వంట పొలాలు నష్ట పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికంతటికి పాలక ప్రభుత్వాలు బాధ్యత వహించి నష్ట బోయి రైతాంగానికి ఎకరాకు రూ.50 వేలు, ఇండ్లు మునిగిన, కూలిన వారికి తగినంత నష్ట పరిహారాన్ని చెల్లించాలని, అదేవిధంగా చనిపోయిన కుటుంబాలకు రూ.యాభై లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు గొంది రాజేష్, అంబాల మురళి, గాజుల భిక్షం, భూపాలపల్లి రమేష్, సురేష్, వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మల్హర్‌రావు చిరస్మరణీయులు: జడ్పీ చైర్మన్ పుట్ట మధు



నవతెలంగాణ-మల్హర్ రావు

స్వర్గీయ మాజీ ఎంపీపీ బెల్లంకొండ మల్హర్‌రావు మండలానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మల్హర్‌రావు జయంతి సందర్భంగా శనివారం కొయ్యూర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ మల్హర్‌రావు మండలంలో కరెంట్, రహదారులు తదితరవి తీసుకొచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఈకార్యక్రమంలో మలహర్ మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజు, మండల మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సిద్ది లింగమూర్తి, మండల నాయకులు తాజుద్దీన్, యాదగిరిరావు, సమ్మయ్య నాయక్, డాక్టర్ సమ్మిరెడ్డి, భద్రపు సమ్మయ్య, బత్తుల తిరుపతి, మండల కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిన రాజయ్య, సర్పంచ్‌లు మమతా నరసయ్య, ప్రమీల రాజ్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం పాలకుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మాట్లాడుతూ ఎస్ఆర్ రంగనాథన్ గ్రంథాలయాధికారి, గ్రంథాలయోద్యమంలోని ప్రముఖులలో ఒకరు. ఈయన పుట్టినరోజును జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం (లైబ్రేరియన్స్‌డే) జరుపుకుంటున్నామన్నారు. డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ మద్రాసులో 1927వ సంవత్సరంలో జరిగిన 4వ అఖిల భారత పౌర గ్రంథాలయ మహా సభ పూర్తయ్యాక మద్రాసు గ్రంథాలయ సంఘాన్ని స్థాపించేందుకు సహకరించామని అయ్యంకిని కోరితే మొరాయించాడు ఎస్ఆర్‌రంగనాథన్. ఎట్టికేలకి సహకరించి ఆసంఘ కార్య దర్శిగా ఎన్నికై అనితర సామాన్యమైన కృషి చేశారని తెలిపారు. గ్రంథాలయంలో పాఠకులకు సేవలు అందుబాటులో ఉండేవిధంగా ఐదు సూత్రముల ప్రయోగాన్ని తీసుకువచ్చాడు. దేశంలోని చాలా గ్రంథాలయాలు ఈ ఐదు సూత్రముల పై ఆధారపడి పాఠకులకు సేవలు అందిస్తున్నాయన్నారు. పుస్తకాల వర్గీకరణలో సిసి వర్గీకరణ అనే విధానాన్ని ప్రవేశపెట్టి గ్రంథాలయాల అధికారులకు పుస్తకము లైబ్రరీలో ఎక్కడ ఉందో త్వరగా గుర్తుపట్టడానికి ఈసీసీ అనే వర్గీకరణ విధానం ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయ నిర్వహణలో గ్రంథాల అధికారులకు, పాఠకులకు ఉపయోగపడే విధంగా మంచి విధానాన్ని తీసుకువచ్చినందుకు భారత ప్రభుత్వం 1964 సంవత్సరంలో పద్మశ్రీ అనే బిరుదుతో సత్కరించిందన్నారు. ప్రతి సంవత్సరం డాక్టర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 12వ తేదీన గ్రంథ పాలకుల దినోత్సవం (లైబ్రేరియన్స్ డేగా ) నిర్వహిస్తున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో గ్రంథ పాలకులు శారద, శ్రీనివాస్ సిబ్బంది రాకేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల రాజమల్లు, యూత్ నాయకులు దేవర ముత్తు, గమల్ల ప్రేమ, పాష తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో గృహలక్ష్మి సర్వే ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలో పెద్దంపేట గ్రామంలో శనివారం గృహలక్ష్మి క్రింద దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులు వివరాలు సేకరిస్తున్నారు రెవిన్యూ సిబ్బంది. ఈనెల 7 నుండి 10 వరకు గృహలక్ష్మి కింద మండలంలో4 వేల 2 దరఖాస్తులు వచ్చాయని ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ కృష్ణ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోఈనెల 20వ తేదీ వరకు వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం మండలంలో పెద్దంపేట గ్రామంలో రెవెన్యూ అధికారులు సౌభాగ్యవతి, రఘు, పంచాయతీ కార్యదర్శి సృజన్‌తోపాటు స్థానిక ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని

కాంగ్రెస్, బిజెపి నాయకుల ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-టేకుమట్ల

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన శనివారం మండలంలోని వెలిశాల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెలిశాల గ్రామానికి చెందిన ఊర కుమార్(30) అనే వ్యక్తి వెలిశాల నుండి తన ద్విచక్ర వాహనంపై పంగిడిపల్లి గ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న టీఎస్ 30 టి 1415 నెంబర్ గల లారీ ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు సంఘటన స్థలం వద్ద రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాగా టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌ఛార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డిలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత లారీ ఓనర్, ఇసుక కాంట్రాక్టర్ మృతుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణా వల్ల నిత్యం వందలాది లారీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఎన్జీటీ సుప్రీంకోర్టు ఇసుక రీచ్‌లను వెంటనే ఆపివేయాలని ఉత్తర్వులు ఇచ్చినా, కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి ఇసుక మాఫియా చెలరేగడంతో నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా ఆపివేయాలని, మృతుడు కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లు శ్రీకాంత్ రాంబాబులకు రివార్డులు

అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

నవతెలంగాణ-ములుగు





ములుగు జిల్లాలో గత జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు కుంటలు చెరువులు వాగులు పొంగి పొర్లగా ఆకస్మికంగా సంభవించిన వరదల్లో అనేక గ్రామాలు గొత్తి,కోయగూడాలు, జంతు జీవ జాతులు వరద నీటిలో చిక్కుకుపోగా అసాధారణమైన ధైర్య సాహసాలతో ప్రకృతిని సైతం ఎదిరించి వరదల్లో చిక్కుకున్న అనేక మంది ప్రాణాలను కాపాడిన ములుగు జిల్లా పోలీస్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీంలోని ని ఇద్దరు కానిస్టేబుళ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రివార్డును ప్రకటించింది. అందులో భాగంగా ములుగు జిల్లాలో సంభవించిన వరదల్లో ధైర్య సాహసాలతో సేవలందించిన జి.రాంబాబు పోలీస్ కానిస్టేబుల్ నెంబర్ 85, కె.శ్రీకాంత్ పోలీస్ కానిస్టేబుల్ 140 లకు ఈజాబితాలో చోటు దక్కింది. ప్రస్తుతం వీరు స్పెషల్ పార్టీ, జిల్లా ఎస్పీ గౌష్ ఆలంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన జిల్లా విపత్తు ప్రతిస్పందన బృందంలో విధులు నిర్వహి స్తున్నారు. ఈనెల ఆగస్టు 15న జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గోల్కొండ కోట నందు ముఖ్యమంత్రిచే వీరివురు రివార్డ్ అందుకోనున్నారు.

## గృహలక్ష్మికి 4644 దరఖాస్తులు

నవతెలంగాణ-మహాముత్తారం

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల గృహాలను క్షేత్ర స్థాయిలో ఇన్‌ఛార్జ్ తహసిల్దార్ కొర్లకుంట, ప్రేమ్ నగర్, రేగులగూడెంలలో శనివారం పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న గృహలక్ష్మి పథకానికి మండల వ్యాప్తంగా 4,644 దరఖాస్తులు అందాయని మహాముత్తారం ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ సందీప్ తెలిపారు. ఆయన శనివారం నవతెలంగాణతో గృహలక్ష్మి దరఖాస్తులపై మాట్లాడారు.. అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో ఆయా నమూనా ప్రకారం పారదర్శకంగా పరిశీలించి గ్రామంలో క్షేత్రస్థాయిలో శనివారం మూడు గ్రామపంచాయతీల్లో దరఖాస్తు దారుని గృహాలను పరిశీలించామన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పంచాయతీ వారీగా వివరాలు .. పంచాయతీల దరఖాస్తులు పెగడపల్లి 166 బోర్లగూడెం 321, గండి కామారం 71, జీలపల్లి 189, కనుకు నూర్ 196, కొర్లకుంట 71, మాదారం 122, మహబూబ్ పల్లి 60, మహాముత్తారం 595, ములుగుపల్లి 148, మీనాజీపేట 156, నర్సింగాపూర్ 171, నిమ్మగూడెం 216, పోలారం 134, ప్రేమ్‌నగర్ 38, రెడ్డిపల్లి 92, రేగుల గూడెం 27, సింగారం 105, స్తంభంపల్లి పి పి 162, స్తంభంపల్లి పీకే 148, వజి నేపల్లి 73, యమన్‌పల్లి 229, విత్తనారం 92, అని మహాముత్తారం ఇంచార్జ్ తహసీల్దార్ సందీప్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి అశోక్, కారోబార్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## హెల్పర్ కృష్ణయ్య కుటుంబానికి గ్రామస్తుల చేయూత

రూ.లక్ష ఇరవైవేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని మల్లంపల్లిలో విద్యుత్ శాఖలో హెల్పర్ గా విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌తో మతి చెందిన నల్లాల కృష్ణయ్య కుటుంబాన్ని మల్లంపల్లి గ్రామస్తులు పరామర్శించి రూ.లక్ష ఇరవై వేలను ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన విద్యుత్ శాఖలో చేసిన సేవలను గుర్తు చేసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ చందా కుమారస్వామి, మాజీ సర్పంచ్ గోల్కొండ రవి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, ల్యాద శ్యాంరావు, డాక్టర్ రవిబాబు, చిట్టిరెడ్డి రామిరెడ్డి, వనమా వేణు, ఎడ్ల అనిల్‌రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, బక్కి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మానవ కళ్యాణ్ సేవాసమితి ఔదార్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం ప్రాజెక్ట్ నగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరదలకు గురి అయి నీట మునిగి ఇండ్లు కోల్పోయిన 59 కుటుంబాలకు మానవ కళ్యాణ్ సేవా సమితి (కాచిగూడ) హైదరాబాద్ సహాయ సహకారాలతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ములుగు జిల్లా కొత్తపల్లి ప్రసాదరావు వరద బాధితులకు ప్రతి కుటుంబానికి 3000/- రూపాయల విలువ గల కిట్‌లను పంపిణీ చేశారు. ఒక్కో వరద బాధిత కుటుంబానికి ఒకటార్పాలిన్, రెండు దుప్పట్లు, ఒక కార్పెట్, రెండు ఉక్కు థాలీలు, రెండు పెద్ద స్టీల్ గ్లాసులు, రెండు టీ స్టీల్ గ్లాసులు, రెండు చెంచాలు, రెండు అల్యూమినియం పాత్రలు, రెండు స్టీల్ గిన్నెలు, ఒక అల్యూమినియం కడాయి, ఒక అల్యూమినియం టీ పాత్ర, ఒక పత్తి టవల్, ఒక కాటన్ లుంగీ, మూడు ప్లాస్టిక్ కంటైనర్లు, ఒక బాటా స్లిప్పర్ చెప్పులు, ఒక 120 లీటర్ల వాటర్ క్యాన్, అర కిలోవాషింగ్ పౌడర్, నాలుగు రిన్ సబ్బులు, రెండు లైఫ్‌బాయ్ సబ్బులు, ఒక 100 గ్రాముల టూత్ పేస్ట్ లాంటి 20 రకాల నిత్యావసర సరుకులను వరద బాధితులకు అందజేశారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని ఏనుగల్లు, పెద్ద తండా, చింత నెక్కొండ కల్లెడ గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.1.06 లక్షలవిలువ గల చెక్కులను శనివారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాపువాడ సేవాసంఘం ఆధ్వర్యంలో హన్మకొండ కాపువాడలోని శ్రీమాత గార్డెన్స్‌లో శనివారం శరత్ కంటి ఆసుపత్రి, భగీరత్ కార్డియాక్ కేర్ ఆసుపత్రి, అభయం హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించినది. సుమారు 250 మంది బిపి, షుగర్, ఈసీజీ, బిఎంఐ మొదలగు పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. డాక్టర్ భగీరథ అత్తే ఎండి కార్డియాలజీ, డాక్టర్ మేఘన ముడిదే, డాక్టర్ నమలికొండ పాంచాల్‌రాయ్, శరత్ హాస్పిటల్ డాక్టర్లు, వివిధ హాస్పిటల్స్ సిబ్బంది, కాపువాడ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని శంకుస్థాపన



**నవతెలంగాణ-మట్టెవాడ**

తూర్పు నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వరంగల్ తూర్పుఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 24వ డివిజన్లలో రూ.2.86 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్లు,డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి మొదటి ఏజెండాగా తాను పని చేస్తున్నానని అందులో భాగంగా 24వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కుడా నిధుల నుండి మరో రూ.2కోట్ల పైచిలుకు నిధులు కేటాయించడం జరిగిందని సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ రూపురేఖలు మారుస్తామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. వాడ వాడన సిసి రోడ్లు ,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుచుకుంటున్నామని పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి, శిరీష్, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్, ఆర్టీఏమెంబెర్ గోరంట్ల మనోహర్,దాచపెల్లి సీతారాం, మైనారిటీ నాయకులు సద్దాం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ అఫిడవిట్‌ల స్వీకరణ ప్రారంభం

### ఏకశిలా హౌసింగ్ సొసైటీ సలహాదారుడు కే.అనిల్‌కుమార్



**నవతెలంగాణ-హన్మకొండ**

ఏకశిలా జర్నలిస్టు హౌసింగ్ మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల సెల్ఫ్ అఫిడవిట్ స్వీకరణ కార్యక్రమాన్ని ఏకశిలా హౌసింగ్ సొసైటీ సలహాదారుడు కే.అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ అడిగిన సొసైటీ సభ్యుల సెల్ఫ్ అఫిడవిట్‌లపై సొసైటీల నాయకులు సూచించిన మేరకు సభ్యుడు లేదా భార్యా, పిల్లలు, ప్రభుత్వం నుండి స్థలం లేదా ఇల్లు లబ్ధి పొందలేదని సెల్ఫ్ ఆవిడవిట్‌సమర్పించేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. సభ్యులు ఇచ్చేసెల్ఫ్ అఫిడవిట్ గ్రూపులో పెట్టామని తెలిపారు. దాన్ని ప్రింట్ తీసుకొని, సొసైటీ సభ్యత్వం సంబంధిత రిసిప్ట్, అక్రిడేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సులను బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఏకాశిలా సోసైటీ కౌంటర్లో అందజేయాలని ఆయన సూచించారు. ఈనెల 13 చివరి తేదీగా నిర్ధారించినట్లు తెలిపారు. సెల్ఫ్ అఫిడవిట్ సమర్పించిన సభ్యుల పేర్లను మాత్రమే కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. మృతి చెందిన సభ్యుడి కుటుంబ సభ్యుల పేరిట తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొళ్ల అమర్, శ్రీను, సంపెట సుధాకర్, దిలీప్, శ్రీకాంత్ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## అంగడికి స్థలాన్ని కొనుగోలు చేయాలి



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

మండల కేంద్రంలో గొర్రెలు మేకల కొనుగోలుకు అమ్మకాలకు అంగడికి (సంత)ప్రభుత్వం స్థలం కొనుగోలుచేసి ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శనివారం జీఎంపీఎస్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఎల్కతుర్తి అంగడిని సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో అనేక సమస్యలను బృందానికి వివరించడం జరిగింది. ప్రధానంగా అంగడి స్థలాన్ని ఏడాదికి రూ.2 లక్షలకు లీజుకు తీసుకొని గ్రామపంచాయతీ అంగడిని రూ.6.5 లక్షలకు వేలంపాట వేస్తుంది. ఈ స్థలంలో కనీసం మౌలిక సదుపాయాలైన నీటి తొట్లు, సంతకు వచ్చేవారికి మంచి నీటి సౌకర్యంలేక ఇబ్బందులు ఎదుర్కోకుంటున్నామని బృందానికి వివరించారు. అనంతరం జీఎంపీఎస జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ అంగడి నడుపుకోవడానికి కనీసం సొంతస్థలం కూడా లేదని ప్రవేట్ వ్యక్తుల దగ్గర గ్రామ పంచాయతీ లీజుకు తీసుకుని ఆ స్థలంలో అంగడినడుపుతూ వేలంపాట ద్వారా వస్తున్న ఆదాయంలో నుండి అంగడిలో ఏ చిన్న సౌకర్యం కూడా ఏర్పాటుచేయలేదన్నారు. వెంటనే అంగడి కోసం స్థలాన్ని సేకరించి కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య రొడ్డబోయిన సంపత్ , భాష బోయిన రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు .

## పాతముగ్దుంపురం విలీనంపై హర్షం



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

పాతముగ్దుంపురం గ్రామాన్ని తిరిగి చెన్నారావుపేట మండలంలో విలీనం చేయడంపై బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, జెడ్పి కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, కృష్ణచైతన్యరెడ్డిల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం చెన్నారావుపేట మండలంలో ఉన్న పాతముగ్దుంపురం గ్రామాన్ని 2016లో తెలంగాణలోని కొత్త జిల్లాలు, మండలాలు విలీనంలో భాగంగా ఈ గ్రామం నర్సంపేట మండలంలో విలీనమైందన్నారు.నాటినుండి నేటివరకు అనేకఇబ్బందులు ఎదుర్కొంటు పలు మార్లు చెన్నారావుపేట మండలంలో విలీనంచేయాలని గ్రామస్తులు దరఖాస్తులు పెట్టుకోగా గ్రామస్తుల కోరిక ఇన్నేళ్లకు ఫలించిందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి లావణ్య, సాంబయ్య, ఎంపీటిసి మహేందర్,బాహీర్, కార్యదర్శి పోలేపల్లి రమేష్, మాజీ అధ్యక్షుడు నాంపెల్లి మల్లయ్య, వార్డుసభ్యులు మమత, రాజు, సుంకరి సూరయ్య. యాకుబ్. మైదం బాబు, శ్రీధర్, సారయ్య. జంపయ్య మోగిలి పులిచేరు సమ్మయ్య ,సుంకరి సాంబయ్య, చిరంజీవి, మైదం మల్లయ్య, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉచిత వైద్యశిబిరం



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

మండలంలోని దామెర గ్రామ భవన నిర్మాణ, అసంఘటితరంగాల్లో, పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని,కేంద్రంలోని గ్రామ పంచాయితి ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చల్లా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందనీ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీపని, తాపీ మేస్త్రీ, ఫ్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రిషన్, కార్పెంటర్, పేయింటర్స్, బ్రిక్స్ వర్కర్స్, గ్లాస్ వర్కర్స్ తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కొ ఆర్డినేటర్ ఇల్లందుల రవితేజ మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్‌కార్డు కలిగిన నిర్మాణ రంగం కార్మికులకు ఎల్కతుర్తి, దామెర గ్రామాల్లో మూడు రోజుల పాటు 55 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చేటప్పుడు లేబర్ కార్డుతోపాటు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలన్నారు.

వైద్య శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న కార్మికులకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పేరుతో ప్రత్యేకంగా, క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన హెల్త్‌స్క్రీనింగ్ కార్డులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, క్యాంప్ కో-ఆర్డినేటర్ బీరెల్లి శశిధర్, టెక్నీషియన్స్ మైథిలి, రోజా, రాణి, రేణుక, రాజేష్, సాయి, భరత్, రమ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే డివిజన్ కాకుండా ఆంధ్ర ఉన్నతాధికారుల కుట్రలు



**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట రైల్వే ఇంజనీరింగ్ బ్రిడ్జింగ్ విభాగాలకు సంబంధించిన నార్త్ ఆఫీస్‌ను మంచిర్యాలకు, సౌత్ ఆఫీసును భద్రాచలం రోడ్డుకు తరలించడానికి 25 ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఆంధ్ర ఉన్నతాధికారులు కుట్రలు చేస్తూ కాజీపేట డి విజన్ హోదాస్థాయిని తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొంద్ర నర్సింగ రావు లు అన్నారు. తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్ ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాజీపేట రైల్వే ఇంజనీరింగ్ బ్రిడ్జింగ్ విభాగాలకు సంబంధించిన నార్త్ ఆఫీస్‌ను మంచిర్యాలకు, సౌత్ ఆఫీసును భద్రాచలంరోడ్డుకు తరలించే కుట్రను జూలై నెలలోనే జరిగాయని సమాచారం తెలుసుకున్న రైల్వే జేఏసీ కాజీపేట రైల్వే ప్రాంతాన్ని డివిజన్ కాకుండా మరో కుట్ర జరుగుతుందని ఆలోచనలతో జూలై 21న కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జీ.కిషన్‌రెడ్డినికలిసి గతంలో కాజీపేటలోని క్రూ లింకులను విజయవాడకు తరలించరాని, అలాగే ఇంజనీరింగ్ బ్రిడ్జింగ్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన నార్త్ ఆఫీసును మంచిర్యాలకు, సౌత్ ఆఫీసును భద్రాచలం రోడ్డుకు తరలించడానికి మరోకుట్ర జరుగుతుందని వినతి పత్రం సమర్పించామన్నారు.

మంత్రి సానుకూలంగా స్పందించి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కి కాజీపేటలోని ఉన్నటువంటి నార్త్,సౌత్‌కార్యాలయాలను యథావిధిగా కాజీపేటలోనే కొనసాగించాలని లేఖ రాయడం జరిగింది. కానీ ప్రస్తుతం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు కొత్తగా రిక్రూట్‌మెంట్ అయినటువంటి రైల్వే కార్మికులకు రైల్వే క్వార్టర్స్ అలాట్‌మెంట్ చేయకుండా గత రెండు నెలలుగా వారిని బీఆర్ఐ నార్త్ ఆఫీసులో ఉంచుతున్నారు. అలాగే కార్మికులు ఎలాగైనా మంచిర్యాలకు వెళ్లాల్సిందేనని, కాజీపేటలో రైల్వే క్వార్టర్‌లు తీసుకోవద్దంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. కాజీపేట బిఆర్ఐ నార్త్ ఆఫీసులో పనిచేస్తున్నటువంటి సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఆంధ్రప్రాంతానికి చెందిన వ్యక్తి అవడంతో కాజీపేటపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాజీపేటను డివిజన్ హోదాకు తగ్గించే విధంగా సికింద్రాబాద్ లోని ఉన్నతాధికారులకు లేఖలురాసి కాజీపేట కంటే మంచిర్యాల, భద్రాచలంరోడ్డు స్టేషన్‌లు అనువుగా ఉంటాయని తెలియజేసే ఉత్తరాలు రాస్తూ కాజీపేటలోని కార్యాలయాలను తరలించేందుకు పూనుకున్న మాట వాస్తవమని అందుకు సాక్ష్యం జూలై 31న వారు సికింద్రాబాద్ అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ కాజీపేటలోని నార్త్ ఇంజనీరింగ్ బ్రిడ్జింగ్ ఆఫీసు మంచిర్యాలకు తరలించేందుకు వీలుగా ఉంటుందని ఒక ఉత్తరం విడుదల చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కాలం నుండి రైల్వేపరంగా కాజీపేట ప్రాంతం నిర్వీర్యం చేసేందుకు ఎన్నో కుట్రలు జరుగుతున్నాయన్నారు.

బీఆర్ఐ ఆఫీసులో పని చేస్తున్నటువంటి సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు గత 25 ఏళ్లుగా ఒకే ఆఫీసులో పనిచేస్తూ వారే కాంట్రాక్టర్ల దగ్గర సబ్ కాంట్రాక్టులు తీసుకొని కాంట్రాక్ట్ వర్కర్లతో చేయించాల్సిన పనిని రైల్వే ఉద్యోగులతో చూపిస్తూ సెక్షన్లలో బ్రిడ్జిల పైన రైలు లేని సమయంలో సేఫ్టీగా పని చేయించాల్సినప్పటికి రైల్వే కార్మికుల పైన నిర్లక్ష్య ధోరణితో రైళ్లు ప్రయాణిస్తున్న సమయంలో కూడా బ్రిడ్జిల కిందవారిని వేలాడదీస్తూ ఒక సాధారణ లాడరు పైన కూర్చోబెట్టి పెయింటింగ్ వర్క్ సేఫ్టీలేకుండా చేయిస్తున్నారన్నారు.కాజీపేట నుండి రైల్వే కార్యాలయాలు తరలించడానికి కారకులు గత 25 ఏళ్లుగా అధికారుల హోదాలో పని చేస్తున్నటువంటి వారే కారణమని, ఈ విషయంలో సికింద్రాబాద్ డివిజనల్ అధికారులు రైల్వే కార్మికులబాధలను అర్థం చేసుకొనికార్యాలయాలను కాజీపేటలో కొనసాగించాలని తెలంగాణ రైల్వే జేఏసీ డిమాండ్ చేయడం జరుగుతుంది.

25 ఏళ్లుగా కా ర్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ సెక్షన్ ఇంజనీర్లను తక్షణమే కాజీపేట నుండి బదిలీ చేయాలని, కక్ష సాధింపు చర్యగా కాజీపేట నుండి రైల్వే కార్యాలయాలను తరలించినట్లయితే తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్లు అనుముల సంతోష్, కుమార్, రమేష్, వైస్ చైర్మన్లు తిరుపతి, భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం : చీఫ్‌విప్ దాస్యం



**నవతెలంగాణ-కాజీపేట**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుభిక్ష పాలన సాగిస్తూ ముందుకు సాగుతున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం కాజీపేటలో నూతనంగా 108అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసరసమయంలో ప్రాణనష్టం జరగకుండా సత్వరమే ఆసుపత్రికి తరలించేందుకు టెక్నీషియన్‌లతో సిద్ధంగా ఉండే 108 అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులకు వేతనాలు పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 అంబులెన్స్ ఉద్యోగుల సేవలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం జరిగేలా కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ఈఎంఈ రాము, చంద్రశేఖర్, 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు సుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, టోనీ , బొట్టు రాజు, బాలాస్వామి, మర్యాల కృష్ణ, మహ్మద్, 108ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, స్వామి, కుంట రవి, ధస్తగిరి,శివ, సోమేశ్వర్, వేణు, అశోక్ రెడ్డి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ 131వ జయంతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండలో గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ 131వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రంథపాలకులుగా పరకాల గ్రంథపాలకులు విశ్వనాథంను ఎంపిక చేసి అవార్డ్ ప్రధానం చేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ కార్యదర్శి శేజ దేవి, డైరెక్టర్ సముద్రాల మధు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్ కందుల సృజన్‌కాంత్, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, గ్రంథ పాలకులు విశ్వనాధం, మలుసుర్, పురుషోత్తం రాజు, నిఖిల్, సంతోష్‌కుమార్, మమత, సత్యప్రకాష్, రాజేంద్రప్రసాద్, వేలుపు కొండయ్య, సుధాకర్, రాజేష్, కావ్య, ప్రసన, అబ్జాల్, సామాజిక వేత్తలు నిమ్మల శ్రీనివాస్, మంజుల, గ్రంథపాల కులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ హసన్‌పర్తి మండల మహాసభ మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగం సంక్షోభం ఎదుర్కొంటుందని లౌకిక తత్వానికి సామాజిక న్యాయానికి తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిందని ఎన్నికల్లో కోట్లాది డబ్బులు ఖర్చు పెట్టి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మళ్లీ కోట్లాది రూపాయలకు ఎమ్మెల్యేలు, ఎంపీలు అమ్ముడుపోతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఎన్నికల్లో డబ్బు అనివార్యతను నివారించడానికి కఠినచట్టాలు చేయాలన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతి రాజ్యాంగంగా తీసుకొచ్చి మనువాద దేశంగా, మతోన్మాద దేశంగా మార్చాలని దుష్టపన్నాగాన్ని ప్రజాస్వామిక లౌకిక వామపక్ష ప్రజాతంత్రశక్తులు ఇండియా కూటమితో ముందుకు రావడం హర్షనీయమన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇండియా కూటమిలో చేరడానికి ముందుకు రాకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల్లో తటస్థం అనేది ఉండదని ఇండియా కూటములో చేరకపోతే పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి ఉపయోగపడుతుందని దీనిని కేసీఆర్ సమీక్షించుకోవాలని ఉద్బోధించారు. విశాల భారత దేశంలో అనేక జాతులు, అనేక సంస్కతులు, ఆహారపు అలవాట్లు ఉన్నటువంటి దేశంలో ఏకరూప పౌరస్మృతి యూసిసి తీసుకొచ్చి మతాల మధ్య, జాతుల మధ్య కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజ్యాధికారంలోకి రావాలనుకోవడం బాధాకరమన్నారు.

జిల్లా గౌరవ అధ్యక్షులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ వ్యక్తిగతమైనటువంటి దైవారాధనను రాజకీయాల్లోకి తీసుకురావడానికి కర్ణాటక ప్రజలు తిప్పికొట్టారని ఈ ఫలితాలు రానున్న కాలంలో అన్ని రాష్ట్రాలలో పునరావత్తం కాబోతున్నాయన్నారు. మోతే లింగారెడ్డి బికేయంయు జాతీయ సమితి సభ్యులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం హన్మకొండ మండల సిపిఐ సెక్రటరీ కర్రేబిక్షపతి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా పనిచేస్తుంది అన్న క్యూబాలో ఎర్రజెండా రాజ్యం కొనసాగుతూ ప్రపంచానికే డాక్టర్లను ఉత్పత్తి చేస్తుందన్నారు రైతాంగ సమస్యలు కార్మిక సమస్యలపై వ్యతిరేకంగా గిట్టుబాటు ధరకొరకు గిడ్డంగుల నిర్మాణం కొరకు నిరంతర పోరాటాలు క్రియాశీలకంగా కొనసాగించాలన్నారు. నివాసస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాఇచ్చి పక్క గృహ నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు.




సీనియర్ జర్నలిస్టు పాక రవీందర్ మాట్లాడుతూ అధ్యయనం పోరాటాన్ని సమ్మిళితం చేస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశ ప్రారంభానికి ముందు సిపిఐ సీనియర్ నాయకులు వడ్లూరి సుధాకర్, గోపరాజు భద్రయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. సమావేశంలో సంతాప తీర్మానాన్ని దోమ రాకేష్ ప్రవేశపెట్టగా ప్రజాకళాకారుడు గద్దర్‌కు ప్రముఖ కవి, రచయిత జహీరుద్దీన్ అలీఖాన్‌కు ఇటీవల వరదల్లో మరణించిన వారికి సమావేశం సంతాపం వ్యక్తం చేసింది.

**సీపీఐ మండల నూతన కమిటీ ఎన్నిక**

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శిగా మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా రేణిగుంట్ల రాజయ్య, దోమ రాకేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గిన్నారపు రాజు, జక్కుల సాంబరాజు, కందుల కవిత, గడ్డం చంద్రమౌళి, భాష బోయిన కుమారస్వామి, వీరబోయిన తిరుపతి, సమితి సభ్యులుగా మజ్జిగ పరసరాములు, కోటి, జ్యోతి, మిధున, కొత్తగట్టు శ్యాంసుందర్, దామోదర్, గోపరాజు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరిలో సేవా దృక్పథం ఉండాలి : ఫాదర్ ఏటుకూరి రాఫెల్



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే దృక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని ఫాదర్ ఏటుకూరి రాఫెల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మరాయనిపహాడ్ గ్రామంలో ఫాదర్ రాఫెల్ తన తల్లిదండ్రులైన ఏటుకూరి రాయన్న, శాంతమ్మల 41వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దౌడ సుజానా కుటుంబానికి రూ.3 లక్షల విలువ గల ఆటోని, పసునూరి సారయ్య కుటుంబానికి సొంత ఇంటి నిర్మించడానికి అయ్యే ఖర్చు, బార్బర్ కి డబ్బా నిర్మించుకోవడానికి 50 వేల రూపాయలు,తన సొంత గ్రామానికి చెందిన నిరుపేదలకు తనవంతుగా సహాయంగా దాదాపుగా 10 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించి తన ఔన్నత్యాన్ని మరో మారు చాటుకున్నారు. గత ఏడాదిలో ఆదే విధంగా హరిజన గిరిజనులకు ఇండ్లు, రోడ్లు రహదారులు నిర్మించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏటికూరి కుటుంబ సభ్యులు జయరాజ్ (కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు )ప్రవీణ్,బాలజోజి (మాజీ జెడ్పిటిసి ), దేవదానం, విజయ్, థామసయ్య, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన



**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం లోని ఆయా గ్రామాల అభివృద్ధికి గాను పలు ప్రణాళికల రూప కల్పన చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తెలిపారు. మండలంలోని కొంకపాక గ్రామం నుండి షాపూర్ వరకు రూ.2 కోట్లలతో నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వతగిరి మండల పరిధిలో గ్రామాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాలను అభివద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అభివద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం కృషి చేస్తున్నానని ఇప్పటికే ఈ గ్రామానికి రూ.27 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామని ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,సర్పంచ్ వర్కాల రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వివేక్, నాయకులు దర్నోజు దేవేందర్, బండి సాయిలు, జంగిలి బాబు,అఫ్జల్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన రెడీ టు మిక్స్



**నవతెలంగాణ-మట్టెవాడ**

ద్విచక్ర వాహనాన్ని రెడీ టు మిక్స్ వాహనం ఢీకొట్టడంతో తల్లి, కొడుకులు గాయపడ్డ సంఘటన ములుగు రోడ్డులో శనివారం జరిగింది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన వేణుమాధవ్ (23) అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న తనతల్లి ఏలిషాను (48) విధులు నిర్వర్తించే ప్రాంతానికి హీరోహోండా మోటార్ సైకిల్ వాహనంపై తీసుకొని బయలుదేరాడు. పెద్దమ్మగడ్డ నుండి ములుగు రోడ్డు మీదుగా ఆరేపల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా ఆరేపల్లి నుండి వస్తున్న రెడీటుమిక్స్ భారీ వాహనం ఒక్కసారిగా వాహనాన్ని కుడి వైపుకు తిప్పి కేఎస్‌ఆర్ కాలనీ వైపు మలుపు తిప్పాడు. ఒక్కసారిగా భారీ వాహనం ఎదురు కావడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వేణుమాధవ్ బ్రేకులు కంట్రోల్ కాక లారీ మధ్యభాగంలో ఢీకొని రోడ్డుపై తల్లికొడుకులు పడిపోయారు. తీవ్రంగా గాయపడ్డ వారిని హుటాహుటిన అంబులెన్స్ ద్వారా ఆజార ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు.తల్లి ఏలిషాకు స్వల్ప గాయాలైనప్పటికీ కుమారుడు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ట్రాఫిక్ పోలీసులు అందించిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న హనుమకొండ పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేసీఆర్ హయాంలోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు

### ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



**నవతెలంగాణ-శాయంపేట**

సీఎం కేసీఆర్ హయాంలోనే ప్రతి ఇంటికి ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తహరాపూర్, గట్లకానిపర్తి, సూరంపేట, నర్సింహులపల్లి గ్రామాల్లో శనివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ అందజేయడమే కాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందన్నారు. ప్రతీఇంటికి పెద్ద కొడుకుల ఆసరా పింఛన్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు పథకాలను అందజేస్తున్నారని, అతిత్వరలో బీసీ కార్పొరేషన్ రుణాలు, గృహలక్ష్మీ పథకాలను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. గండ్ర దంపతుల హయాంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, రాబోయే రోజుల్లో ప్రజలందరూ అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచులు బొమ్మ కంటి సాంబయ్య, బోలెడ్ల రజిత రఘుపతిరెడ్డి, త్రిపురాల లక్ష్మి, ఎంపీటీసీలు బత్తిని రజిని సత్యం, గొట్టుముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆశోక్, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రేణుగుంట్ల సదయ్య, నాయకులు గుర్రం అశోక్, నిమ్మల మహేందర్, జిన్నా రాజేందర్, శ్రీనివాసరావు, సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీస్ పునరుద్ధరణపై హర్షం

**నవతెలంగాణ-శాయంపేట**

హనుమకొండ నుండి కటాక్షపూర్ మీదుగా ప్రగతిసింగారం, సాధినిపల్లెకు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీస్ పునరుద్దరణ కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు రద్దు చేయడంతో, సిరికొండ యువసేన నాయకులు బేర్గు రాకేష్ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ మసూదనాచారి ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సర్వీసును పునరుద్దరించారు. శనివారం గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద రాజన్న, సాయికుమార్, సంపత్, రమేష్, మొగిలి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేత పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ రాజు అనారోగ్యం తో మతి చెందగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం నాయకులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్.నాగరాజు, ఆయన కుమారుడు కెఆర్ దిలీప్‌కుమార్‌లు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బల్లె రాజు, గ్రామ ఎంపీటీసీ అత్తి రేవతి, నియోజకవర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మడివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిర్రు రాజు, మండల ఎస్‌సి సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వళ్లందాసు నరసయ్య, హైస్కూల్ చైర్మన్ జుట్టుకొండ రాజు, మాధవి,మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, గ్రామ పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు జుట్టుకొండ పెద్ద నర్సయ్య, పంతగి వెంకన్న, రావుల బుచ్చయ్య, రంగు కుమారస్వామి, కొంగ కట్టమల్లు, నాగరాజు, కొంగ సమ్మ య్య, యాకయ్య తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

రెండు రోజుల క్రితం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన కొమ్మూరి ప్రతాపరెడ్డి శనివారం హైదరాబాదులో తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, అధినేత్రి సోనియా గాంధీకి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన చెప్పారు.

## నిర్మాణాలలో నాణ్యత పాటించాలి

### ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, క్రిటికల్‌కేర్ నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే బానోతు శంకర నాయక్ ఆదేశించారు. శనివారం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రజా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కోరారు. ఇంకా అదనక నిధులు అవసరం ఉంటే మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, కర్పూరపు గోపి, కొంద్ర ఎల్లయ్య ఉన్నారు.

## పొన్నాలను విమర్శిస్తే ఊరుకోం



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

టీపీసీసీ మాజీఅధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల పదవులను అనుభవించిన నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం ఆయనను విమర్శిస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలని, అకారణంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ మండల శాఖ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డిలతోపాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ లక్ష్మయ్య అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని, ఇప్పుడు ఆయనను విమర్శిస్తున్న నాయకులే అప్పుడు అన్ని విధాలుగా పదవులను అనుభవించారని చెప్పారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షులుగా నియమింపబడ్డ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి కాదని, జనగామ జిల్లాలోని ఏ మండలానికి చెందిన వ్యక్తికైనా డీసీసీ కట్టబెడితే పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జాఫర్ షరీఫ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బడికె కృష్ణస్వామి,యాడ క్రాంతి, సర్వర్, రాజిరెడ్డి, కట్ట కృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి మాజీద్ పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు జలాల సాధనకై సదస్సు

### మండల సదస్సును జయప్రదం చేయండి-అఖిలపక్షం పిలుపు



**నవతెలంగాణ-బయ్యారం**

2016లో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని రోళ్ళపాడు చెరువులో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జరిగిందని, ఎనిమిది సంవత్సరాలు పూరైన ఇంత వరకు రోళ్ళపాడు, బయ్యారం చెరువుల కాలువల పనులు నిర్వహించలేదని, ఇల్లందు నియోజకవర్గానికి నీళ్ళివ్వకుండా సుదూర ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించే కుట్ర జరుగుతోందని మండల అఖిలపక్ష నాయకులు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రతి ఘటన, తెలుగుదేశం తదితర పార్టీల నాయకులు గౌని ఐలయ్య, కంబాల ముసలయ్య, మండ రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు, యస్కే సైదులు, కురియాల చంద్రయ్యలు ప్రసంగిస్తూ సీతారామ ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇల్లెందు నియోజకవర్గాన్ని పక్కకు పెట్టారని, ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దాని కంటే దారుణమైన జలదోపిడి అని వారన్నారు. పాత డిజైన్లో పేర్కొన్న విధంగా బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు జలాలను ఇవ్వాలని, తక్షణమే రోళ్ళపాడు రిజర్వాయర్ పనులకు, బయ్యారం చెరువు పనులకు టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయి సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 16వతేదీన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటలకు జరిగే అఖిలపక్ష సదస్సు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాదం శెట్టి నాగేశ్వరరావు, రామగిరి బిక్షం, రామచంద్రపు మురళి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు నంబూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలకు మార్గదర్శి డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్

### జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**నవతెలంగాణ-మహబూబాబాద్**

గ్రంథాలయాలకు మార్గదర్శి డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆన్లైన్ మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 131వ జయంతి సందర్భంగా గ్రంథపాలక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి జరిపి ప్రపంచంలోనే భారతదేశానికి ఒక సమున్నత స్థానాని సమకూర్చిన మహనీయుడన్నారు. 1928 సంవత్సరంలో గ్రంథాలయ పంచసూత్రాన్ని రూపొందించి గ్రంథాలయ చట్టాలను అమల్లోకి తీసుకురావడానికి రంగనాథన్ కృషి అపూర్వమైనది. గ్రంథాలయ శాస్త్రానికి గట్టి పునాదులు వేసి దాని సుందర భవనంగా తీర్చిదిద్ది దాని ఖ్యాతి ఖండ ఖండాంతరాల్లోకి వ్యాపింప చేసిన మహనీయుడే డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ అన్నారు. అనంతరం గ్రంథాలయ సిబ్బందిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రేరియన్ జి.వి జయేందర్, రుద్రారపు వీరేందర్, బి.భూలక్ష్మి, కె.రవి, శిరీష, ఆర్‌సి విజ్ఞాన్, ప్రియాంక, అశ్విని, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరికి ఘన స్వాగత ఏర్పాట్లు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమింపబడ్డ మాజీ శాసనస భ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేంద కు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, యశ్వంతపూర్ ఎంపీటీసీ బాలరాజు, పెద్దపహాడు సర్పంచ్ శ్రీధర్ తదితరులు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జనగామ మండల కార్యకర్తల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ మండలంలోని 21 గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ గెలుపు కోసం జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పార్టీని పలోపేతం చేసేందుకు అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి శేఖర్, వడ్లకొండ గ్రామ ఉపసర్పంచ్ అనిల్, అడవి కేశపూర్ మాజీ సర్పంచ్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, స్వరాల నర్సింగ్ రాజు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 47మంది బీసీ బంధు చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

స్టేషన్‌ఘనపురం నియోజకవర్గ కేంద్రంలోని మా గార్డెన్స్ నందు లింగాల ఘనపురం మండలానికి సంబంధించిన 47 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల బిసి బంధు చెక్కులను ఎమ్మెల్యే రాజయ్య శనివారం లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాలఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, డీఆర్‌డీపీ రామిరెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్డీవో వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, లింగాల ఘనపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్పిసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారము స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పిఆర్సి కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు నినాదాలు చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు నియామకాలు చేపట్టాలని, పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని, పెండింగ్ డీఏ వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్స్‌తో ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ యూఎస్పిసి రాష్ట్ర కమిటీ చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు ఉపాధ్యాయులు జనగామ రైల్వే స్టేషన్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో యూఎస్పిసి జిల్లా కమిటీ బాధ్యులు బి.లక్ష్మయ్య, చంద్రశేఖర రావు, చాడ రవి, యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ పాల్గొన్నారు. వందలాదిమంది విద్యార్థినులు చదువుకునే పాఠశాలల్లో నేటికీ స్కావెంజర్లను, అటెండర్‌లను నియమించకపోవడం అమానుషమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. యూపీఎస్పీ రాష్ట్ర బాధ్యులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ సంపన్న రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు చెల్లించవలసిన జిపిఎఫ్, బీమా, మెడికల్ బిల్లులు సరెండర్ ఇవ్వకుండా నెలల తరబడి చెల్లించకుండా ఆర్థికంగా వేధించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూపీఎస్పీ నాయకులు ఎస్ఎస్ రాజు, ఆకుల శ్రీనివాసు, చొక్కాయ్య, సత్తయ్య జిల్లా అశోక్, శ్రీరామ్, వజ్రయ్య, సత్యనారాయణ రెడ్డి, వెంకన్న, కృష్ణ, వివిధ సంఘాల నాయకులు, కవిత, వసంత పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యంకై ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ : ఎన్ఎ స్టాలిన్





**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్ గద్దె వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)ఆవిర్భావించి మాఅంతం చూసిన స్వా తంత్రోద్యమ పంతంవీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను, మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంకుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అను మతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా స మరశీల పోరాటాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎన్ఎ స్టాలిన్ అన్నారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి మంద భాస్కర్, మాజీ జిల్లా నాయకులు కాసు సాయి చరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్. సూర్య సారథి, గురుగుల యశ్వంత్, నాగబెల్లి వేణు, బోశెట్టి నరేష్, గడిపెల్లి మహేందర్, డి.మహేష్, పానుగంటి ప్రేమ్ కుమార్, కోరెం వంశీ, తోట విగ్నేష్, తోట బన్నీ, మణికంఠ, రాము, ముద్రకోల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్** : డివిజన్ కేంద్రంలో స్థానిక బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) 88వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు రహ్మతుల్లాహ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ భారత దేశ విముక్తి కోసం స్వతంత్ర సంగ్రామంలో పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పస్తం పృథ్వి, జిల్లా కార్యదర్శి చింత జగదీశ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ. యూనస్, మండల అధ్యక్షుడు రామ్, కొంకటి సన్నీ, కొలిపాక రంజిత్, ప్రశాంత్, సురేష్, నవీన్, ప్రదీప్, సంతోష్, మహేష్, సందీప్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 8లక్షలకు పెంచాలి : ఎస్.మల్లారెడ్డి రాష్ట్ర కార్యదర్శి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ఎన్‌పీఎస్ రద్దు చేయాలని,ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ఎనిమిది లక్షలకు పెంచాలి అని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు టీఎస యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి ఎస్‌టిఎఫ్ఐ ఉద్యమ పతాకావిష్కరణ చేసి తదనంతరం మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్రీకరణ, వ్యాపారికరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణ వైపు తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతోందని, దీన్ని ఎస్టిఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎన్ఈపీ-2020 రద్దుచేసి కొత్త పాలసీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆదాయ మినహాయింపు పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చి పెంచకపోవడం ఆక్షేపనీయమని, వెంటనే ఆదాయం మినహాయింపు పరిమితిని 8 లక్షలకు పెంచాలని ఎస్టిఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. అసంబద్ధమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంను పీఎఫ్ఆర్‌డీఏ చట్టం రద్దు చేసి తొలగించాలని, అప్పటివరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, కార్యదర్శి పి.మంజుల, మండలాల బాధ్యులు జి.సంజీవ, కే.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్, కే.ప్రసాద్, జివి రమణమ్మ, రాంజీ, మైశయ్య, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లె తండాకు పక్క రోడ్లు : ఎమ్మెల్యే రెడ్యా



**నవతెలంగాణ-చిన్నగూడూరు**

డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి పల్లె తండాకు ఎక్కడికెళ్లిన పక్క తారు రోడ్లు కనిపిస్తాయని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలం బాల్య తండాకు రూ.2.50 కోట్లు రోడ్డు నిర్మాణం కోసం నిధులు వచ్చాయన్నారు. శనివారం బాల్య తండా గ్రామస్తులు జిల్లా రైతు బంధు కమిటీ సభ్యులు కాలు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానవ ప్రగతికి వైజ్ఞానిక దృక్పథం మూలం

### విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేష్



**నవతెలంగాణ-జనగామ**

మానవ ప్రగతికి వైజ్ఞానిక దృక్పథమే ప్రధాన మూలం అని విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేష్ అన్నారు. శనివారం రోజున స్థానిక గాయత్రి గార్డెన్లో సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా ముఖ్యాతిథిగా హాజరైన విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షులు రమేష్ శాస్త్రి ఆలోచన క్లాసును ఉదయం పూట బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ మానవుని పని నుండి పుట్టిందని వేదాలు పురాణాల మతగ్రంథాల నుండి కాదన్నారు. ప్రతి కుల వృత్తిలో వైజ్ఞానిక ఆలోచనలు ఇమిడి ఉన్నాయన్నారు. ఆది మానవుని నుండి నేటి వరకు ప్రతి అంశం వెనుక సైన్స్ ఉందన్నారు. మానవాళి అభివృద్ధికి సైన్సు పరిశోధనలు అవసరమని మనిషి ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించే శక్తి మనిషికే ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పురాతన చాందసవాద భావాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నాయన్నారు. మానవాళి అభివృద్ధి కోసం పనికొచ్చే సైన్సును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని వారు పిలుపు నిచ్చారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను పోరాటాల్లోకి రాకుండా దృష్టిని మరల్చడానికి భావోద్వేగ సమస్యలను మతాల జాతుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. వివిధ మతాలు, జాతుల సమూహాలలో ఉన్న ప్రత్యేక హోదా స్మృతులలో ఉన్న అసమానతలను ఆ సమూహాలను చైతన్యం చేయడం ద్వారా తొలగించాలని గాని బలవంతంగా ఉండే ప్రయత్నం బిజెపి మానుకోవాలని వారు హితవు పలికారు. పార్టీ కార్యక్రమం దాని విశిష్టత అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పుతుకూరు ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, పొదల నాగరాజ్, కోడెపాక యాకయ్య, మునగాల రమేష్, గంగాపురం మహేందర్, దేవదానం కళ్యాణం, లింగంబొట్ల శ్రావణ్, దూసరి నాగరాజు, చీర రజిత, పొన్నాల ఉమా పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌లో ఆధార్ కేంద్రం పునఃప్రారంభం



**నవతెలంగాణ-జనగామ**

జనగామ ప్రధాన తపాలా కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని సహాయ పోస్టల్ సూపర్డెంట్ మూల రమాదేవి శనివారం పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆధార్ అప్డేషన్, ఎన్రోల్మెంట్ సంబంధించిన సేవలన్ని ఈ రోజు నుండి జనగామ ప్రధాన పోస్ట్ ఆఫీస్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ బ్రహ్మేశ్వర సింగ్, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : శర్మ



**నవతెలంగాణ-పెద్దవంగర**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు హాజరైన యువతి యువకులకు ఇంటింటికి తిరిగి గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తితో కలిసి లెర్నింగ్ డ్రైవింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి ట్రస్ట్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఉద్యోగ నియామకాల కోసం ఉచిత శిక్షణ, మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణ, యువతి యువకుల కోసం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేత, కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి గొప్ప మనస్సును చాటుకున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి దయాకర్ రావును కార్యకర్తలు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, నిమ్మల శ్రీనివాస్, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, చిలుక సిద్దు, జలగం ఎల్లయ్య, సైదులు, యాకయ్య నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి నిధులతో వెంకటాపురంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**నవతెలంగాణ-గార్ల**

మండలంలోనిబుద్దారం గ్రామ పంచాయితీ పరిధిలో వెంకటాపురం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, సర్పంచ్ భూక్య కమిలిలు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలలోఅస్తవ్యస్తంగా ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామ్యా, వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.





## 'ఉపాధి' లో అన్నీ అవకతవకలే...

### రూ. 6.40 లక్షల నిధులు రికవరీ

### అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఏపీడీ గోవింద రావు

**నవతెలంగాణ-పెద్దవంగర**

ఉపాధి హామీ పనుల నిర్వహణలో మండలంలో అవకతవకలు జరిగినట్లు సంబంధిత అధికారులు గుర్తించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పాత భవనంలో అర్ధరాత్రి వరకు ఇటీవల గ్రామస్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీల నివేదికలపై బహిరంగ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో రెండున్నర ఏళ్ల కాలంలో జరిగిన రూ. 8.24 కోట్ల విలువైన 'ఉపాధి' పనులపై అధికారులు తిరిగి తనిఖీలు చేపట్టారు. ఈ సామాజిక తనిఖీల్లో అన్ని గ్రామాల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు నిగ్గు తేల్చారు. సుమారు రూ. 6.40 లక్షలు రికవరీ చేశారు. ఉపాధి కూలీల మస్టర్ కొట్టివేతలు, రానివారికి హాజరు వేయడం, ఒకరికి బదులుగా మరొకరు పనులకు వచ్చినట్లు చూపించడం, పంట కల్లాలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాల్లో కొలతల తేడాలు, హరితహారం మొక్కల తేడా, ఎవెన్యూ ప్లానిటేషన్ పనుల్లో మొక్కలు లేకుండా నీళ్లు పోసినట్టు సొమ్ములు చెల్లింపు..సగం మొక్కలు ఉంటే రెట్టింపు మొక్కలకు నీళ్లు పోసినట్టు..ఉపాధి కూలీల డబ్బుల విషయమై అవకతవకలు జరిగాయి. వననర్సరీలో మొక్కల పెంపకంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మొక్కలు వృథాగా పోవడంతో పాటుగా, పలు అవకతవకలు సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన సర్వేలో వెలుగు చూశాయి. దాదాపుగా మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. పలు పనుల రిపోర్టులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం పట్ల ఏపీడీ గోవింద రావు ఎన్ఆర్ఈజీఎస్, ఆడిట్ సిబ్బందిని నిలదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో జరిగిన అవకతవకలు, నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసిన నిధులకు సంబంధించి పూర్తి రిపోర్టులు అందిన వెంటనే విచారణ చేపట్టి బాధ్యుల నుండి నిధులు రికవరీ చేయించడం జరుగుతుందని చెప్పారు. ఉపాధి కూలీలకు వంద పనిదినాలు కల్పించడంతో పాటు, వేతనం గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకోవాలని, దొంగ మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై వేటు తప్పదన్నారు.ఉపాధి పనులను పారదర్శకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతివారం క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, అధికారులకు దిశానిర్దేశం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజావేదికలో పథకం అంబుడ్స్‌మెన్ ఆదాము, జిల్లా విజిలెన్స్ సహాయక అధికారి యాకూబ్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎస్సార్పీ నర్సయ్య, ఏపీఓ పార్థసారథి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ ఖండించండి

### సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వీరన్న

**నవతెలంగాణ-తొర్రూరు**

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం కేసీఆర్ గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని శనివారం హైదరాబాద్‌లో నిరసన చేయబోతున్న ప్రొఫెసర్ కోదండరాం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ల అక్రమ అరెస్టును సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి వీరన్న అ పార్టీ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల లబ్ధి కోసం ఒకే నెలలో పలు రకాల పరీక్షలు ప్రకటిస్తే అనేక ప్రాంతాలకు పోయి రాయాల్సి వస్తున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎదురవుతున్న సమస్యను సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించినా కెసిఆర్ ప్రభుత్వం మొండివైఖరితో వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నిరుద్యోగ సమస్యను గాలికి వదిలిన రాష్ట్ర ప్రభుత్వం నేడు మరోసారి అధికారంలోకి రావడం కోసం ఇలాంటి గందరగోళ, అస్పష్ట నోటిఫికేషన్లు అర్హత పరీక్షలు నిర్వహించటం సరికాదన్నారు. గతంలో 30 లక్షల మంది రాసిన గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయమంటే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది నిరుద్యోగులు ఆత్మబలిదానాలతో 9 ఏళ్ల నుంచి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న సీఎం కీలకమైన నిరుద్యోగ సమస్యను విస్మరించాడన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు పోరాట బాట పట్టి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా అండగా ఉంటుందని తెలియజేశారు. ప్రొఫెసర్ కోదండరాం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులను బేషరతుగా విడుదల చేస్తూ గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పేదలకు వరప్రదాయని సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే



**నవతెలంగాణ-మహబూబాబాద్**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన పేదలకు వరప్రదాయనిగా సీఎం రిలీఫ్ ఫండ్ పనిచేస్తుందని ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు 7లక్షల 65 వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ అందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకురుస్తూ అందరి అభిమానాన్ని చురగొన్న గొప్ప సీఎం కెసిఆర్ అని అన్నారు. ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి సీఎం కెసిఆర్ అని అలాంటి సీఎం కెసిఆర్‌కి మనం అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రెండో మహాసభ



**నవతెలంగాణ-నరసింహులపేట**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 13న ఆదివారం నాడు జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రెండో మహాసభను విజయవంతం చేయలని ఉమ్మడి మండలం దంతాలపల్లి, నరసింహులపేట, సినియర్ పాత్రికేయులు చోడవరపు శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వనికి, ప్రజలకు వారధిగా ఉంటు సమస్యలపై గళం ఎత్తుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ)రెండో మహాసభను విజయవంతం చేయడానికి, నరసింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూర్, కొరివి, మరిపెడ, డోర్నకల్ మండలంలోనీ వర్కింగ్ జర్నలిస్టులు అందరు విధిగా హాజరు కావాలని తెలిపారు. ఆదివారం మహబుబాబాద్‌లో జరిగే ఈ మహాసభకు అన్ని మండలాల నుండి పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా, రాష్ట్ర కమిటీకి తెలియ చేసి, జర్నలిస్టుల ఐక్యతకు ఈ మహాసభలు దోహదపడుతాయి కావున వర్కింగ్ జర్నలిస్టులు హాజరు కావాలని సీనియర్ పాత్రికేయులు విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పిన సర్పంచ్

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ఎండీ ఫాజిల్ సతీమణి మరణించడం చాల బాధాకరం.విషయం తెలుసుకొన్న గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పి అలాగ్నే తనవంతు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బచన్నపెట్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కరుణాకర్ రెడ్డి, నాయకులు కామిడీ శ్రీను, రాజు, సందీప్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి : మంచాల రామకృష్ణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణరాష్ట్రం ఏర్పడిపదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15న జాతీయ జెండాను ఆవిష్కరించాలని వర్ధన్నపేట మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ కోరారు. శనివారం తమ వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ గహాలపై ఆగస్టు 15న జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రామగిరి మహేశ్వరి, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు సహాయం

నవతెలంగాణ-కాశీబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో ఇటీవల మృతి చెందిన జన్ను రమేష్, జన్ను మల్లికాంబల కుటుంబాలకు శనివారం కాంగ్రెస్ నాయకులు సహాయం చేశారు. ఈసందర్భం గా కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను అరుణాకర్ మాట్లాడుతూ కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఇటీవల మృతిచెందిన పైడిపల్లి మధ్యగూడెంకు చెందిన జన్ను రమేష్,, జన్ను మల్లికాంబల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీపతి మోహన్, నాయకులు ఎర్రల ప్రసాద్, జన్ను యుగంధర్, జన్ను బిక్షపతి, జన్ను రవి, జన్ను బాబు జన్ను, ఎల్లయ్య జన్ను శ్రీను పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### యూఎస్పిసి ర్యాలీ ధర్నాలో నాయకులు టి.లింగారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్సి కమిషన్ వెంటనే వేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ సంఘాలపోరాట కమిటీ యూఎస్పిసి ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి ఏకశిలా పార్కు వద్దకు ర్యాలీగా చేరుకొని ఏకశిలా పార్కుముందు సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ ధర్నాలో పాల్గొన్న యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు టి లింగారెడ్డి ,యూఎస్పిసి వివిధ సంఘాల రాష్ట్ర బాధ్యులు కే సోమశేఖర్ , నన్నెబోయిన తిరుపతి,కడారి భోగేశ్వర్, అటుకుల శ్రీనివాస్ రెడ్డి తదితర ఉపాధ్యాయ సంఘాల కమిటీ నాయకులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు .జూన్ 31 తో గత పిఆర్సి కాలం పూర్తి అయిందని ఒకటవ జులై నుండి నూతన పిఆర్సి కమిషన్ను వెంటనే ప్రకటించి , ఐఆర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్ )ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ లను నియమించాలన్నారు. విద్యావ్యవస్థలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి కేజీబీవీ టీచర్లను క్రమబద్ధీకరించాలన్నారు . కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు.

ఈ ర్యాలీ , ధర్నాలో హనుమకొండ, వరంగల్ జిల్లాల యూఎస్పీసి స్టీరింగ్ కమిటీ నాయకులు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు, సిహెచ్.లక్ష్మయ్య, జి.సత్యానారాయణ, టి.సుదర్శనం , కే.శ్రీనివాస్, టీ.కుమార్, బద్దం వెంకట్ రెడ్డి, జె.స్వామి, పూజారి మనోజ్, ఏ.గోవిందరావు, కే.యాకయ్య, నాయకులు డి.కిరణ్, సి.సుజనా ప్రసాద్‌రావు, బీ.శ్రీరామాంజనేయులు, అశోక్, బైరిస్వామి, బి.అంజనీదేవి, భారతి, స్టాలిన్, బి.స్వామి, అశోక్, జి.కరుణాకర్, డి.రవీందర్, కే.కొమ్మయ్య, పిండి మల్లికార్జున్, సుమారు 300 మంది ఉపాధ్యాయులు ఈ ధర్నా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## కంపోస్ట్ ఎరువు వెనక్కి తీసుకున్న 'ప్రజ్వల్'

### 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మారి స్వచ్ఛంద సంస్థ అనుబంధంగా ఉన్న ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఎట్టకేలకు కంపోస్ట్ ఎరువులను రైతుల వద్ద నుండి వెనక్కి తీసుకుంది. 'ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నిర్వాకం, కంపోస్ట్ ఎరువులలో గాజు పెంకులు మొలలు, ఎరువులు చల్లిన కూలీల చేతులకు గాయాలు' అనే కథనాన్ని ఇటీవల నవతెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన కంపెనీ క్షేత్ర సిబ్బంది జోగంపల్లి గ్రామంలోని రైతుల వద్దకు చేరుకొని 53కంపోస్ట్ ఎరువులబస్తాలను పరిశీలించి వెనక్కి తీసుకున్నారు. రైతులు చెల్లించిన డబ్బులను తిరిగి రైతులకు చెల్లించారు.

## ఇసుకమేటలను తొలగించేందుకు సహకరించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో వరద నీటికి ఇసుకమేటలు వేసాయని, పంట పొలాల్లో నుండి ఇసుకను తరలించడానికి అధికారులు సహకరించాలని రైతులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, కుసుమ బిక్షపతి, ఆకునూరి అంకుస్, మెరుగు రామకృష్ణ, బుర జనార్ధన్, గుర్రం బిక్షపతి తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని పెద్దమ్మ పంపు ఓర్రె నుండి వచ్చిన వరద నీరు పంట పొలాల్లో చేరి పంట సాగు చేయకుండా ఇసుకమేటలు వేసినట్లు తెలిపారు. పొలాల్లో నుండి ఇసుకను తరలించడానికి ట్రాక్టర్ యజమానులు ఎవ్వరూ ముందుకు రావడం లేదని, ఇసుక తరలిస్తున్నారని కేసులు నమోదు చేస్తారని భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకున్న మూడు ఎకరాలలో భారీగా ఇసుక మేటలు వేయడంతో పంట సాగు చేసుకోలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి తమకు సహకరిస్తే పంట పొలాల్లో చేరుకున్న ఇసుకను తొలగించుకొని పంట సాగు చేసుకుంటామని రైతులు తెలిపారు.

## కార్యకర్తకు ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు నూటంకి జనార్ధన్ అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యం, నాయకులు గుర్రం అశోక్, సురేష్, ఆనందం, రాజేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గోల్కొండ శ్రీనివాస్ కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు, మండల కన్వీనర్ దేవరుప్పుల శేఖర్, మల్లయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్‌లో నాగపూర్ దర్గా జాతర

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ లో శనివారం నాగపూర్ దర్గా జాతరను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని మతాలను సమానంగా గౌరవించుతున్నాడని అన్నారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా కలిసి మెలిసి ఉంటూ పండగలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంధ్రటి భాస్కర్, సుందరయ్య నగర్ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఆజామ్, నాయకులు సయ్యద్ అప్జల్, ఎండి.సలీం, ఎండి.మహబూబ్ (చోటు), అనిల్, జావిద్, ఇంతియాజ్, యాకుబ్, రహ్మత్, గౌస్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాప్ తరలించాలని వినతి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో బీసీకోట కింద మంజూరైన వైన్ షాప్ గీత కార్మికులకు తలనొప్పిగా మారిందని గ్రామం నుండి వైన్ షాప్ మరోచోటుకు తరలించాలని గీతకార్మికులు కలిసి పంచాయతీ కార్యదర్శి జనార్దన్, సర్పంచ్ గొర్రె కవిత రవి, పాలకవర్గానికి వినతిపత్రం అందించారు. అశోక్ నగర్, అయోధ్య నగర్ గ్రామాల మధ్యలో ప్రధాన రహదారికి పక్కన ఏర్పాటుచేసిన మద్యం షాపు గీత కార్మికుల వృత్తికి అడ్డుగా మారిందని గౌడ సంఘం అధ్యక్షులు ఎల్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తిని నమ్ముకొని గ్రామంలో 125 కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నూతనంగా వైన్ షాపుల టెండర్ ప్రక్రియ మొదలు కావడంతో తర్వాత ఏర్పాటు చేసే వైన్ షాప్ మరోచోట ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. విన తి పత్రం అందించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షుడు ఎల్డి శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు బండి వెంకన్న, ముంజల సాయిలు, ఉపేందర్ రెడ్డి, గోవిందు రాంబా బు, బండిరవి, కొత్త మల్లయ్య, వెంకన్న, శ్రీను, సారయ్య, నారాయణ, రాజు, కమిటీ నెంబర్లు, గౌడ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## చెక్‌డ్యామ్ నిర్మాణానికి డీజీపీఎస్ ప్రాథమిక సర్వే

నవతెలంగాణ-నెక్కొండ

మండలం నాగారం గ్రామంలో వట్టే వాగుపై చెక్ డ్యామ్ రూ.18 కోట్ల 60 లక్షలతో రోడ్డు బ్రిడ్జి మంజూరుకావడంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచనల మేరకు ప్రాథమిక సర్వేను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగా త్వరలో పనులు ప్రారంభంకానున్నాయి.

# సమాజానికి హానిచేసే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో పాటు సమాజానికి హాని కలిగించే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ అమలుతీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. స్పెషల్ బ్రాంచ్, సిసిఎస్, టాస్క్‌ఫోర్స్, సిసిఆర్బి విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు నమోదు చేసిన పీడీ వివరాలతో పాటు, ప్రస్తుతం పీడీ యాక్ట్ క్రింద జైలుకు వెళ్ళి వచ్చిన వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులతో పాటు, పోలీస్ స్టేషన్ల వారిగా పీడీ యాక్ట్‌నమోదు చేయాల్సిన నిందితుల వివరాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు. ముఖ్యంగా భూకబ్జాలు, గంజాయి విక్రయదారులు, వైట్ కాలర్ నేరగాళ్ళు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లలకు సంబంధించి గతంతో పాటు ప్రస్తుత నేర చరిత్రపై పూర్తి సమాచారాన్ని సేకరించాలని, అలాగే పోలీస్‌స్టేషన్ల వారిగా ఇలాంటి నేరగాళ్ళ సమాచారాన్ని సేకరించి పీడీయాక్ట్ నమోదుకువున్న సాధ్యసాధ్యాలను సంబంధిత అధికారులతో చర్చించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డిసిపి మురళీధర్, ఎసిపిలు రమేష్ కుమార్, మధుసూధన్, మల్లయ్యతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, పీడీయాక్ట్ సెల్ అధికారులు పాల్గోన్నారు.

# ప్రభుత్వం వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో అవోపా భవనంలో వైశ్యులు -ఆత్మగౌరవం అనే అంశంపై వైశ్య వికాసవేదిక ఆధ్వర్యంలో హక్కుల సాధన చర్చాగోష్టి సమ్మేళనం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు ఎన్నికలలో మేనిఫెస్టోలో ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఇంతవరకు ఇంతవరకు అమలు చేయలేదు కావున వెంటనే కార్పొరేషన్ తో పాటు వైశ్య కమిషన్, పేద విద్యార్థులకు విదేశీ విద్యా నిధి, ఈ డబ్ల్యూ ఎస్ పథకంలో దామాషా ప్రకారం రిజర్వేషన్లు, ఎన్నికల్లో పోటీ చేసే స్వీట్లు కనీసం ఐదు ఎమ్మెల్యే స్థానాలు రెండు ఎంపీస్థానాలు సాధారణ రిజర్వేషన్లు కూడా ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వైశ్య బంధు లాంటి పథకాలు అమలు చేయాలని నేడుడిమాండ్లతో కూడిన తీర్మాన పత్రాన్ని, అక్టోబర్ 1న హైదరాబాద్‌లో లక్ష మందితో నిర్వహించబోయే వైశ్యగర్జన గోడపత్రికను ఆవిష్కరించారు ఈ వేదిక ఉద్దేశించి ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ మాట్లాడుతూ మాసంస్థ కూడా గత 11 ఏళ్లలోరాస్తారోకోలు అసెంబ్లీ ముట్టడి పాదయాత్రలు వంటి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వంలో చలనం లేదు అందుకోసమే వైశ్య వికాస వేదికకు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు



వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గుండా ప్రభాకర్ గుప్తా వెలగందుల రాజు నాగమల్ల శ్యాంప్రసాద్ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో సహకరించారన్నారు.

## ఫేక్ డాక్యుమెంట్లతో తప్పుడు రిజిస్ట్రేషన్

### తప్పుడు మనుషులు, దొంగ సంతకాలతో ఘరానా మోసం

### పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించిన బాధితురాలు.. ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫేక్ డాక్యుమెంట్లతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకొని రెండు ప్లాట్లను కబ్జా చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి కథనం ప్రకారం...హన్మకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన కటికనేని వైజయంతి తండ్రి జగపతిరావు 1986లో ముచ్చెర్ల శివారులోని 800 గజాల స్థలాన్ని ఏనుగుల సుజాతబాయి, పాపిశెట్టి ఆగయ్యలు జీపీఏ హోల్డర్ లాదెల్ల ప్రసాదరావు ద్వారా కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని కే.శే.జగపతిరావు సేల్ డీడ్ నెం.982/1986లో ఎస్ఆర్‌వో వరంగల్ ప్రకారం వైజయంతికి రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తరువాత వారసత్వం ప్రకారం వైజయంతి తన సోదరి రామవరం లక్ష్మీలు రెండు భాగాలుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేనందున సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సర్టిఫైడ్ కాపీలు తీసుకొని వైజయంతి, రామలక్ష్మీలు 2013లో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ రిజిస్ట్రేషన్ ప్లాట్లు ఖాళీగా ఉండడంతో భీమారంకు చెందిన రాజేశ్వరశర్మ కొనుగోలు చేసేందుకు రావడంతో అట్టి ప్లాట్లను విక్రయించేందుకు 2023 మార్చి 31న రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వచ్చారు. 2011లోనే భీమారంకు చెందిన పత్తిపాక భాగ్యరాజ్ అప్పటికే ఆ ప్లాట్లు తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. దీంతో లోతుగా పరిశీలించగా ఆప్లాట్లను భాగ్యరాజ్ అనే వ్యక్తి పరకాలకు చెందిన కన్నోజు శరత్, కాసుల రాజునారాయణలకు చెరి 400 గజాలను సెల్ డీడ్ నెం.5378/2011, 5377/2011 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు భాగ్యరాజ్ తన తయారు చేసిన ఫేక్ డాక్యుమెంట్‌లో వైజయంతి ఫోటోకు బదులుగా ఎర్రబెల్లి సుధీర్ భార్య గీత ఫోటో, గీతకు చెందిన ఐడీ కార్డుకు బదులు ఆమె చెల్లెలు శ్వేత ఎన్నికల కార్డుపెట్టి గీత అమ్మాయితో వైజయంతి సంతకాన్ని ఫోర్జరీ చేసి, రాజేశ్వరశర్మ, కె.సత్యంలు సాక్షి సంతకాలతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. తప్పుడు డాక్యుమెంట్లతో ప్లాట్లను కబ్జా చేసిన మోసానికి పాల్పడిన ఎస్.రాజేశ్వరశర్మ, పత్తిపాక భాగ్యరాజ్, ఎర్రబెల్లి గీత, శ్వేత, కె.సత్యంలపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

## పద్మశాలీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయండి

### అఖిల భారత పద్మశాలి జాతీయ మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రేపు జరిగే కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని విజయవం తం చేయాలని అఖిల భారత పద్మ శాలి జాతీయ మాజీఅధ్యక్షులు ఈగ మల్లేష్ పిలుపునిచ్చారు.హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుంటారు వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి 6వేల మందిని తరలిస్తాం .దేశంలోని అన్నీ రాష్ట్రలలో పద్మ శా లీలు ఉంటారు.దేశంలో జనాభా దమాషా ప్రకారం 11శాతం, రాష్ట్రంలో 16 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా లేవుటెక్స్ టైల్స్ పార్క్ లకు నిధులు కేటాయించకపోవడంతో చేనేతలకు తీరని అన్యాయం భూములు తీసుకునుడే కానీ కంపెనీ లు ఏర్పాటు చేయడం లేదుకేంద్ర ప్రభుత్వం జీ ఎస్టీ పేరుతో నడ్డి విరుస్తుందన్నారు. అనేక మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకొని పోయిన పట్టించుకోవడం లేదు కేంద్రం చేనేత కార్మికులు, వ్యాపారుల పై జీ ఎస్టీ ఎత్తివేయాలి టెక్స్ టైల్స్ డిజైనర్ పార్క్ కాలేజీ ను దక్షిణ భారత్‌లో ను ఏర్పాటు చేయాలనిచ చట్టసభల్లో పద్మశాలీలు ఉండాలనే లక్ష్యంతో రాజకీయ సభజనాభా దమాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ లకు టికెట్స్ ఇవ్వాలి ఈ సంద ర్భంగా కోరడం జరిగింది. కార్యక్రమంలో ఆడెపు రవీందర్, అల్లం రజనీకాంత్, ఏలుగొండ రవీందర్, పల్లె గణేష్, సూరి, బి. శరత్ బాబు, అశోక్ రమేష్రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సిక్స్‌మెన్ కమిటీ స్క్రూటీని పూర్తి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఏర్పడ్డ సిక్స్ మెన్ కమిటీ ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. శనివారం ప్రెస్‌క్లబ్‌లో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కో-కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మసకపురి సుధాకర్, బొల్లారపు సదయ్యలు పలు నిర్ణయాలు తీసుకున్నారు. సభ్యుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన కమిటీ తుది జాబితాను రూపొందించింది. 5 సంవత్సరాలకంటే తక్కువ అనుభవం ఉన్న వారి అప్లికేషన్లను రిజెక్ట్ చేసిన కమిటీ, అనుభవం ఉన్న జర్నలిస్టుల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించింది. తుదిజాబితాకు సంబంధించిన భూ సేకరణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులను కలసి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని సభ్యులకు తెలియజేశారు. వివిధ చోట్ల అందుబాటులో ఉన్న ప్రభుత్వ జాగాలు చూసిఫైనల్ చేసేందుకు మంత్రి, ఎంఎల్ఏతో కలసి ముందుకు సాగుతామని ప్రకటించింది. చిత్తశుద్ధితో తో చేస్తున్న ఈ బహత్తర కార్యక్రమానికి తప్పుడు మాటలు మాట్లాడినా, సోషల్ మీడియాల్లో సిక్స్ మెన్ కమిటీపై అసత్య ప్రచారాలు చేసినా పట్టించుకోవద్దని కోరారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటిజాగాలు ఇప్పించేందుకు చేస్తున్న కృషికి మద్దతు పలకాలని కోరారు. ఇంటి జాగా కోసం అప్లై చేసుకున్న వారెవరైనా సమాచారం తెలుసుకోవాలనుకుంటే సిక్స్ మెన్ కమిటీని సంప్రదించాలని, తొందరపడి తప్పుడు ప్రచారం చేస్తే వారి దరఖాస్తులను తొలగించటానికి వెనకాడబోమని హెచ్చరించారు.

## సురేందర్ మృతి కుటుంబానికి తీరని లోటు

### గవర్నర్ మీడియా సలహాదారు కంకట రాజారాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డుకు చెందిన సామల సురేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని గవర్నర్ మీడియా సలహాదారు కంకట రాజారాం అన్నారు. ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని సురేందర్ దశదినకర్మ శనివారం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ పీఆర్ఓ కంకట రాజారాం, కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిన్న శివకుమార్, ప్రెస్ క్లబ్ ఎగ్జిగ్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, విలేకరులు విజయ్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని దర్మారావు, కొండెటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ఎస్సీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు చెన్నూరి కిరణ్, ప్రభంజన్, వడుప్సా నాయకులు ఆకుతోట శాంతారాంకర్ణ, వలుస జ్ఞానేశ్వర్‌రావు, గడ్డం వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు మారపల్లి రాంచంద్రారెడ్డి, తాళ్లపెల్లి కుమారస్వామి, మేకల హరిశంకర్, దాసరి రాజు, గంట సత్యం, పద్మశాలి సేవా సంఘం నాయకుడు దాసరి రాజులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఏఎన్ఎంల వినతి పత్రం

**నడికుడ :** మండలంలోని ఏఎన్ఎంలు ఏలాంటి షరతులు లేకుండా ఎగ్జామ్స్ లేకుండా బేషరత్తుగా ప్రభుత్వం ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సునీత, రజిత, కరుణ, స్వరూప,శ్రావణి, రజిని, భాగ్య, భారతి, సాంబలక్ష్మి, మమత, రేణుకలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం హనుమకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కలపల్లి శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పట్లబి అంకితభావంతోటి నాటి నుంచి నేటివరకు సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పోరాటాల నిర్వహించే ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని భారత స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ ముష్కరుల ఆగడాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించిందని అలాంటి సంఘంలో నేను పనిచేసినందుకు నాకు గర్వంగా ఉందని అన్నారు. అదే విధంగా నేటి విద్యార్థులు రేపటి భావి భారత నిర్మాతలని అట్లాంటి విద్యార్థులు చదువుతోపాటు తమ హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాల్సి నటువంటి అవసరం ఉందని విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా రాజకీయాలను తప్ప అన్ని రంగాలను ఎంచుకుంటున్నారని, దీని వల్ల సమాజానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని విద్యార్థులు రాజకీయాల్లోకి రాకపోవడం వల్ల చదువు సంధ్యా లేని అభాగ్యులు, క్రిమినల్స్, రౌడీలు మెజార్టీగా మన పాలకులుగా ఎన్నిక కావడం వల్ల దేశం అన్నిరంగాల్లో వెనుకబడుతున్నదని కాబట్టి విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్ని చదివి రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేసి రాజకీయంగా సామాజికంగా, సాంస్కృతికంగా, ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పులచరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవి తేజ, జిల్లా సమితి సభ్యులు భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి మండల కార్యదర్శి మాచర్ల రాజా గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జెండాను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కర్రే బిక్షపతి ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి పోరాడిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌దని నాటి నుండి నేటి వరకు దేశంలో , రాష్ట్రంలో జరుగుతున్నటువంటి విద్యారంగసమస్యలపై ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యా రక్షణకు నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ ది అని అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికై నేటి తరం విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్కూరి ప్రణీత్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మాచర్ల రాజా గౌడ్, మండల ఉపాధ్యక్షులు బోన గిరి కుమార్, పుట్కూరి సురేష్,చిర్ర సాయి చంద, లకన్, మంద సాయి ప్రభాస్, రవితేజ, రాకేష్, మారుపాక సహర్షి పాల్గొన్నారు.

## నర్సంపేటకు ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం మంజూరు

### జీవో నెం 31 ఉత్తర్వులు జారీ తెలంగాణ ప్రభుత్వం

### ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే పెద్ది కృతజ్ఞతలు

### నర్సంపేట రైతాంగానికి తీపికబురు అందించిన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం మరో తీపి కబురు చెప్పింది.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో తీసుకొచ్చి న ఉద్యానవన పరిశోధన కేంద్రంతో నర్సంపేట అరుదైన అవకాశం దక్కింది. ఈ మేరకు శనివారం జీవో 31 విడుదల చేసింది.. నల్లబెల్లి మండలం కన్నరావుపేటలోని సర్వే నెంబర్ 58 ఆ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుకు సిద్ధమవుతోంది. ఇంతకు ముందు అశోకనగర్లో మిర్చి పరిశోదనా కేంద్రం ఏర్పాటు చేయాలనుకున్నప్పటికి, ఒకే పంటపై కాకుండా రైతులు భవిష్యత్‌లో పంటమార్పిడి చేయాలనుకున్నప్పుడు "హర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్" ద్వారా చాలా పంటలు అందుబాటులో ఉండేవిదంగా ఈ కేంద్రం ఉపకరిస్తుందని ప్రభుత్వం కేటాయించింది. మిర్చీతో పాటు, పసుపు, కాయగూరలు, మామిడి, జామ, నిమ్మ, అరటి, అంగూర, ద్రాక్ష వంటి పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోదన, సీడ్ తయారుకు ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికుతుంది. రాష్ట్రంలో పండే అన్నిపంటలు ఇక్కడ పరిశోదన చేసే వీలుంటుంది. గజ్వెల్ నియోజకవర్గం ములుగులోని కొండా లక్ష్మన్ బాపూజీ హర్టికల్చర్ యూనివర్సిటికి అనుసంధానంగా నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హర్టికల్చర్ రిసెర్చ్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విదంగా నర్సంపేటలో పట్టుదలతో ఈ పరిశోదనా కేంద్రాన్ని తీసుకురావడం జరిగింది.

భవిష్యత్‌లో హర్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ఇక్కడ ఉం డటం వల్ల హర్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు అవకాశం ఉండబోతుంది. అశోక్ నగ ర్‌లో గతంలో ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ అక్కడ అటవీ శాఖ అడ్డంకితో ఆ గింది. దీనిని నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేటలో ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిశోధన కేంద్రాన్ని మంజూరు చేయడంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సీఎం కేసీఆర్ కు, మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## రణధీర్ కుటుంబానికి దాతల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మునుకుంట్ల రణధీర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతని కుటుంబ పరిస్థితిని స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న దాతలు రూ.1.10 లక్షల వరకు అందించగా, రణధీర్ తో పాటు ఉన్న ఆటో డ్రైవర్లు, తోటి స్నేహితులు రూ.30,216 లు అందించారు. రణదీర్ తో పాటు పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు రూ.30 వేలు, గ్రామానికి చెందిన యువకులు రూ.25వేలు, రజక సంఘం నుండి రూ.7వేలు, హమాలి సంఘం నుండి రూ.10వేలురణదీర్ కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంకా దాతలుఎవరైనా ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి కోరారు.

## పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

జూన్ 31తో గత పిఆర్సి కాలం పూర్తయినందున జులై 1 నుండి నూతన పిఆర్సి కమిషన్‌ను వెంటనే ప్రకటించి ఐ ఆర్ ను విడుదల చేయాలని టి పి టి ఎఫ్ అధికార మాసపత్రిక సంపాదకుడు అజయ్ బాబు డిమాండ్ చేశారు. శనివారం కాశిబుగ్గలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పాఠశాలలలో సర్వీస్ పర్సన్ లను నియమించాలని కోరారు.

## అక్రమ మొరం దందా తక్షణమే ఆపాలి

నవతెలంగాణ-సంగెం

గీసుగొండ మండలంలోని కొనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నుండి మైనింగ్ పర్మిషన్ లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేసి కోర్టుకు అప్ప చెప్పాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చాడ కొమురారెడ్డి డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పని పూర్తి కాకుండానే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పర్మిషన్ నెపంతో పర్మిషన్ ఉందని అధికారుల అండదండలతో అక్రమ మొరం దందా కొనసాగుతుందన్నారు. గత అనేక మాసాలుగా టెక్స్టైల్ పార్కు, లేఅవుట్లకు సప్లై చేస్తూ లక్షల క్యూబిక్ మీటర్లు అమ్ముకుంటూ కోట్లాది రూపాయల మొరం దందా సాగుతుందన్నారు.ఫిర్యాదు చేసిన ప్రతిసారి అధికారులు స్పందించకుండా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ సుమారు మూడు కిలోమీటర్లు కెనాల్ డిపిఎం 45కి రెండు వైపులా అక్రమంగా తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా మొరాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ, ప్రజలకు ఇల్లు కట్టుకుంటే మొరంపోసే పరిస్థితి లేదన్నారు.అక్రమ మొరం దందా చేస్తున్న వారిపైన ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం స్వామి,జిల్లా నాయకులు సాయి ప్రభాకర్,గీసుకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్,ఎండి జావిద్,రమేష్,భూక్యా రమేష్, బోగీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం విద్యార్థులు ఉద్యమించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ఐ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్ అఖిల భారతసమాఖ్య ఆధ్వర్యంలో రంగశాయిపేట జూనియర్ కళాశాలలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాగర్, మౌటం శివ కుమార్, మిరియాల్కర్ సంతోష్, మోరే రాజు, బండారి రోజ, హసీన్, నేవెల్, బొల్లా శివమణి, పోగుల కీర్తన పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం




నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్సార్.రంగనాథన్ 131వ జయంతిని పురస్కరించుకొని శనివారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులు వినూత్న ఆలోచనలను, ప్రాథమిక, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు లైబ్రరీ వనరులను ఉత్తమంగా వినియోగించుకుంటున్నారని వివరించారు. ఈ రోజుల్లో, మొబైల్, డిజిటల్, స్మార్ట్ వస్తువుల విని యోగానికి బదులుగా ప్రతి ఒక్కరికీ ఇది చాలా ముఖ్యమైన ఆరోగ్యకరమైన అభ్యా సమన్నారు. తాజా ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించి వారికి సమర్థవంతమైన లైబ్రరీ సేవలను అందించడానికి తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని లైబ్రరీ నిపుణులకు కూడా ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమీ అఫైర్స్ హెడ్ ప్రొఫెసర్ రాజగోపాల్, కిట్స్ లైబ్రేరియన్ డాక్టర్ కె.ఇంద్రసేనా రెడ్డి, గ్రంథాలయ కమిటి చైర్ పర్సన్ ప్రొఫెసర్ యం.శ్రీలత, ప్రొఫెసర్ కె.శివాని, అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ కెమిస్ట్రీ, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ ఎం.వీరారెడ్డి, డాక్టర్ కె.శివశంకర్, ఎం.నిరంజన్, జి.రవీందర్, ఎం.అరుణ్, పి.సుమలత, టి.రాజు, కె.సుధాకర్, లైబ్రరీ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతీ దరఖాస్తుదారునికి ఇల్లు మంజూరు చేయాలి

**నవతెలంగాణ-కొత్తగూడ**

గృహలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం ప్రకటించి మూడు రోజులు గడువు ఇవ్వడం వల్ల అటు వ్యవసాయ పనులు చేసుకోలేక, ఇటు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోలేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని, దరఖాస్తుకు మరో 10 రోజులు గడువు పెంచాలన్నారు. సీఎం కేసీఆర్ మొదటి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి లబ్దిదారునికి 5లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. నిరంతరం కరెంటును సరఫరా చేయాలని, ఏజెన్సీలో నకిలీ పురుగుమందులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూర్క బుచ్చి రాములు, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, నాయకులు సిద్ధ బోయిన జీవన్, పసునూరి రాజమల్లు, ఈసం సారయ్య జామ్లా, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కాంగ్రెస్ కోర్డినేటర్‌గా విజయ్‌మనోహర్

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



మండల కేంద్రానికి చెందిన సర్పంచి సాధం విజయమనోహర్‌ను రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘతన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనగామా జిల్లా కోర్డినేటర్‌గా సాధం విజయ్ మనోహర్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా కోర్డినేటర్‌గా నియమించిన పార్టీకి విధేయుడుగా గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లాస్థాయి పదవికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలిన ఉద్యోగులు



**నవతెలంగాణ-కొత్తగూడ**

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం హైదరాబాదులో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సహకార సభకు మండలం నుండి ఉపాధ్యాయ ఉద్యోగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దనసరి లక్ష్మణ్, పెనుక లక్ష్మయ్యలు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన సహకార సభతోనైనా ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరింప చేయాలని డిమాండ్ చేశారు.తరలివెళ్లిన వారిలో ఉపాధ్యాయులు రామస్వామి, సారయ్య, వెంకటలక్ష్మి, అశోక్, ఎలేంద్ర, రమ, ఆదినారాయణ, రవి, కిషిందర్, రామయ్య, నారాయణ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ రవీందర్

**నవతెలంగాణ-నరసింహులపేట**



దంతాలపల్లి మండలంలోని దాట్ల శివారు సింగి తండ నుండి వంతడుపల వరకు.. బీటీ రోడ్డు పనులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు, దాట్ల సర్పంచ్ కొమ్మినేని రవీందర్ ప్రారంభించారు. ఆయన వెంట వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జస్వంత్‌ను పరామర్శించిన తుడుం దెబ్బ నాయకులు

**నవతెలంగాణ-కొత్తగూడ**



మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు కుమారుడు జస్వంత్ కంటి సమస్యతో బాధపడుతుండడంతో శనివారం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్‌తో సహా నాయకులు సాదిరెడ్డి పల్లి గ్రామానికి వెళ్లి జస్వంత్‌ను పరామర్శించారు. కంటి చికిత్స కోసం అయ్యే ఖర్చుకు తాము ఆర్థికంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఆయన వెంట ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు ధనసరి రమేష్, శ్రీనివాస్, నాగయ్య, కృష్ణమూర్తి, వాసం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జెడ్పీ చైర్మన్

**నవతెలంగాణ-బయ్యారం**



మండలంలోని పలు కుటుంబాలను శనివారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పరామర్శించారు. ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈసారపు రంగారెడ్డి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల చనిపోయిన దరావత్ వెంకన్న కుటుంబ సభ్యులను పరార్శించారు. బయ్యారంలో ఇటీవల చనిపోయిన నాయీ బ్రాహ్మణులు తేలు ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కొత్త ఇర్సులాపురంలో ఇటీవల మరణించిన ముద్ధ సారయ్య, గజ్జి సంపత్‌ల కుటుంబాలను పరామర్శించి వారిని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వీర బోయిన సంపత్, బొబ్బిలి కిరణ్, షేక్ బాషా, నరేష్, ఏనుగుల రాకేష్ , మీక్యా నాయక్, రామి రెడ్డి, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మాడిశెట్టి కృష్ణమూర్తి

**నవతెలంగాణ-బచ్చన్నపేట**



పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి కృష్ణమూర్తిని నియమిస్తూ నియామక ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పెరిక సంఘ అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పోచన్నపేట గ్రామ పనికి చెందిన కానుగంటి బాలచందర్‌ను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనను నియమించినందుకు రాష్ట్ర సంఘ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో నయా జోష్

### చురుకుగా మారుతున్న తటస్థ శ్రేణులు - అంతా కొమ్మూరి గూటికే

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ఇంతకాలం అంతర్గత విభేదాలతో రెండు, మూడు వర్గాలుగా విడిపోయిన జనగామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా ఒకతాటిపైకి వస్తున్నారు. ఇంతకుముందు వేరువేరు నాయకత్వాల కింద పనిచేసిన వారంతా కొమ్మూరి గూటికి చేరుకుంటున్నారు. ఇంతకాలం స్తబ్దంగా, తటస్థంగా ఉన్న పార్టీ శ్రేణుల్లో, నాయకుల్లో ఒక్కసారిగా కదలిక వచ్చి చురుకుగా మారుతున్నారు. దీంతో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. ఇంతకాలం పెండింగ్లో పెడుతూ వస్తున్న పార్టీ అధిష్టానం రెండు రోజుల క్రితం మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి జిల్లా పార్టీ పదవి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వరకు మూడు వర్గాలుగా, నిన్నటి వరకు రెండు వర్గాలుగా విడపోయి పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన కార్యకర్తలు ఇప్పుడు ఒకతాటి పైకి వస్తున్నారు. ఇప్పుడు ఏక నాయకత్వంలో పనిచేయడానికి ఉవ్విళ్ళురుతున్నారు. జిల్లా అధ్యక్షులుగా నియమింపబడ్డ ప్రతాపరెడ్డి కూడా అందరిని చేరదీస్తూ ఆదరిస్తున్నారు. ఇంతకాలం ఎవరి నాయకత్వంలో పని చేసినా వారందరూ కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశారని, వారంతా కాంగ్రెస్ వారేనని,అంతా తన వారేనని కొమ్మూరి చెబుతున్నారు. గతంలో డిసిసి అధ్యక్షులుగా పనిచేసిన జంగా రాఘవరెడ్డి ఒక వర్గంగా, మాజీ మంత్రి టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఇంకో వర్గంగా, మాజీ శాసన సభ్యులు ప్రతాపరెడ్డి మరో వర్గంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కార్యకర్తలు పార్టీ శ్రేణులు అయోమయానికి గురై, ఎవరి నాయకత్వంలో పని చేయాలో, ఎవరి నాయకత్వంలో పనిచేస్తే ఎవరి వల్ల ఇబ్బందులు ఏర్పడతాయేమోననే ఆందోళన కనిపించేది. జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమానికి వెళ్లిపోయిన విషయం తెలిసింది. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కొమ్మూరి ప్రతాపరెడ్డికి డిసిసి పదవి రాకుండా సాధ్యమైనంత మేరకు ప్రయత్నాలు చేశారనే ప్రచారం ఉంది. డిసిసి ప్రకటించిన తర్వాత కూడా లక్ష్మయ్య అధిష్టానం పై అలక వహించి ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తున్నట్లు స్థానికంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. జిల్లా పార్టీ అధ్యక్ష పదవి లభించడంతో జనగామ స్థానాన్ని కూడా కొమ్మూరి ప్రతాపరెడ్డికే అధిష్టానం కేటాయిస్తుందనే భావం కలగడం వల్లనే పొన్నాల లక్ష్మయ్య అధిష్టానం వ్యవహార శైలి పట్ల నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

నాయకుల మధ్య సంబంధాలు ఎలా ఉన్నప్పటికీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని నిరూపిస్తున్నారు. డిసిసి ప్రకటించగానే కాంగ్రెస్ కు చెందిన పార్టీ శ్రేణులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు హైదరాబాదుకు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి స్థానికంగా అన్ని స్థాయిల్లోనూ ఓటమిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కొత్త ఉత్సాహం కనిపిస్తుందని చెప్పాలి. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో వచ్చిన మార్పులు నియోజకవర్గంలో ఏకచత్రాధిపత్యంగా కొనసాగుతున్న అధికార పార్టీకి కొత్త మేరకు ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## జనగామ ఏరియా ఆస్పత్రిలో సరైన వైద్యం లేదు

### బీఎన్ఆర్‌కేస్ రాష్ట ప్రచార కార్యదర్శి రాసమల కొమురయ్య

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు సరైన వైద్యం అందకపోవడంతో కార్మికులు ప్రాణాలు కోల్పోయారని బిఎన్ఆర్‌కేస్ రాష్ట ప్రచార కార్యదర్శి రాసమల కొమురయ్య ఆరోపించారు. శనివారం మండలం కళ్లెం గ్రామానికి చెందిన మబ్బు రాంబాబు సామాన్య మేస్త్రి భార్య శిరీష చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కార్మికులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం సాయంత్రం రాంబాబు భార్య కడుపు నొప్పితో ఏరియా హాస్పిటల్‌కు రావడం జరిగింది. మూడు రోజులు ఏరియా హాస్పిటల్‌లో ఉంచుకొని సరియైన ట్రీట్మెంటు లేదని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు పంపించారు. అనంతరం మూడు రోజులు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి సుమారు 12 గంటలకు మబ్బు శిరీష మృతి చెందారు. సరియైన ట్రీట్మెంట్ చేయలేక డాక్టర్లు అందుబాటులో లేక నాలుగు రోజులు హాస్పిటల్లో ఉంచుకొని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు పంపించడం జరిగింది. అక్కడా సరియైన ట్రీట్మెంట్ అందలేక మబ్బు శిరీష మృతి చెందడం జరిగింది. గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చేటోళ్లు సామాన్య కూలీలని ప్రభుత్వాలు ప్రాణాలు పోయాలి గాని ప్రాణాలు తీయకండి కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి, జిల్లా కార్యదర్శి కొమ్మగల కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి బలుగుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నపాక రత్నం, జిల్లా ప్రచార కార్యదర్శి మబ్బు ఆదం, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపేట భాస్కర్, లింగాలగణపురం మండల అధ్యక్షులు జాగిలాపురం రమేష్, గ్రామ అధ్యక్షులు గ్రామంలో ఉన్న కార్మిక సోదరులందరూ ఆ యొక్క కుటుంబాన్ని పరామర్శించారు.

## బహిరంగ సభకు వెళ్ళిన మండల నాయకులు

**నవతెలంగాణ-బయ్యారం**

టీఎస్ సిపిఎస్ఈయు మండల శాఖ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ బహిరంగ సభకు శనివారం మండల నాయకులు బయలుదేరి వెళ్లారు. మండలంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల సహకారంతో పాత పెన్షన్ సాధనకై టిఎస్ సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో నిర్వహించుచున్నటువంటి ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి మండలం నుండి దాదాపు 60 మందికి పైగా బయలుదేరి వెళ్లడం జరిగింది. పెన్షన్ లేని వారి బతుకులు శూన్యం అని సిపిఎస్ ఉద్యోగులు నినాదాలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

**నవతెలంగాణ-గార్ల**

గృహలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను గ్రామ సభలు ఏర్పాటు చేసి పారదర్శకంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పది సంవత్సరాలుగా ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న ఇండ్లు లేని నిరుపేదలు,రేషన్ కార్డులు లేని కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలం ఉండి దస్తావేజులు కాగితాలు లేని వందలాది కుటుంబాలు ఉన్నాయని, సరైన ధృవపత్రాలు లేవనే కారణంతో అర్హులైన వారికి ఇండ్లు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. గృహలక్ష్మి పథకం నిబంధనలు సవరించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరు చేసి సకాలంలో 3 లక్షల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కార్యకర్తలు



**నవతెలంగాణ-నరసింహులపేట**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని శనివారం బిజేపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి డోర్నకల్ నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు బానోత్ ప్రభాస్ నాయక్, దాసరి మురళి అల్లం సాయికుమార్, సరెడ్డి రాణి రెడ్డి, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## హత్య యత్నం కేసు నమోదు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన కళ్లెం కనకయ్య, స్వప్న లపై హత్య ప్రయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. కళ్లెం గ్రామానికి చెందిన కళ్లెం కనకయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి సంబంధించిన ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయంలో భార్య కళ్లెం కల్పన పెద్ద మనుషులలో పంచాయతీ పెట్టగా అట్టి విషయాన్ని జీర్ణించుకోలేని కళ్లెం కనకయ్య తన భార్యని అర్ధరాత్రి 12 గంటలకి పడుకున్న తర్వాత కిచెన్‌లోని కత్తితో గొంతుపై పొడిచాడు. ఆమె అరవడంతో ఇంట్లో ఉన్నవారు లేచి వచ్చేసరికి కనకయ్య గోడదునికి పారిపోయాడు ఫిర్యాదు పై కళ్లెం కనకయ్య, స్వప్న పై హత్య ప్రయత్నం నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

## ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు

**నవతెలంగాణ-నెల్లికుదురు**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని 5.75 లక్షల నిరుద్యోగుల పక్షాన నేడు గన్ పార్క్ వద్ద శాంతియుత సత్యాగ్రహం చేయుటకు సిద్ధమైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌ని తెలంగాణ ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి ఇస్సంపెల్లి ఉపేందర్ అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రాణాలు అర్పించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కెసిఆర్ నిరంకుశంగా వ్యవహారిస్తున్నారన్నారు. నిరుద్యోగుల జీవితాల్తో చెలగటం ఆడకుండా వెంటనే గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరం.. మందులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని ఎడపల్లి గ్రామపంచాయతీ లోశనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహనా కలిపించి, వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన నలభై ఎనిమిది మందిని పరిక్షించి, అందులో ఇద్దరు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి అందరికి మందులు పంపిణీ చేశారు. ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రం గా ఉంచు కొని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలుపుతూ డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత ఆశా వర్కర్లు శైలజ, మాధవి, రుద్ర, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీపీలకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-మహాముత్తారం

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన గ్రామపంచాయతీల నివేదికలను జిల్లా కలెక్టర్‌కు పంపించాలని పిలుపుమేరకు శనివారం బీఆర్ఎస్ మండల నాయకులు కొత్త గ్రామపంచాయతీలకు ప్రతిపాదనను కలెక్టర్ భావిష్ మిశ్రా కు పంపించారు. ఉమ్మడి మహాముత్తారం జిపి నుండి కోణంపేట, దొబ్బలపాడ్-దౌతుపల్లి, పొలంపల్లి, జీలపల్లి జిపి నుండి పార్లపల్లి - లింగాపూర్, నర్సింగాపూర్ జిపి నుండి పీకుడుపల్లి, బోర్ల గూడెం గ్రామ పంచాయతీ నుండి గాజరంపల్లి, కొర్లకుంట జిపి నుండి లంబడిపల్లి - నాయకపోడ్ కాలనీ, మీనాజీపేట జిపి నుండి కిష్టాపూర్, కనుకనూర్ జిపి నుండి చుక్కలపల్లి- గుద్దలపల్లి లను నూతన గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్‌కి బీఆర్ఎస్ నాయకులు నివేదిక పంపించారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన



నవతెలంగాణ-భూపాలపల్లి/మహదేవ్‌పూర్

మహదేవపూర్ ఉమ్మడి మండలంలోని భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ శనివారం పలిమెల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో గల సిబ్బంది, వారు చేస్తున్నటువంటి విధులను అడిగి తెలుసుకున్నారు.. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం తో సిబ్బందికి తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు.అలాగే గతంలో వారు పని చేసినటువంటి అనుభవాలను వారితో పంచుకొని, సిబ్బంది యొక్క సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. గోదావరి తీరప్రాంత గ్రామాలు, మావోయిస్టులు దాటడానికి అనుకూలంగా ఉన్న గోదావరి ఫెర్రీ పాయింట్లు అయినటువంటి సర్వాయిపేట, దమ్మూరు, బూరుగు గూడెం, నీలంపల్లి, బండారి గూడెం, ముకునూర్ వంటి గ్రామాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అలాగే చేపలు పట్టే వారి పడవలు నడిపే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి, మహదేవ్‌పూర్ సిఐ కిరణ్, ఇటీవల పలిమెల ఎస్సైగా ఛార్జ్ తీసుకున్న తమాషారెడ్డి లకు తగు సలహాలు, సూచనలు చేశారు. వాటితో పాటు రాబోయే ఎలక్షన్ల విషయంలో సవాళ్ళను ఎదుర్కొనే విధంగా వారిని సన్నద్ధం చేయడం జరిగింది. ఈతనిఖీల్లో ఎస్పీ పుల్ల కరుణాకర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సివిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29, 30 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహిస్తున్నట్టు టీఎస్పీఎస్సీ ప్రకటించిందన్నారు. ఈనెల 23న గురుకుల బోర్డు పరీక్షలు ఉండడంతో అభ్యర్థులు గ్రూప్-2 కి సన్నద్ధం అవ్వడానికి సమయం సరిపోదని దీనివలన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. యువత జీవితాలను దృష్టిలో పెట్టుకొని గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. హకీమ్, జిల్లా నాయకురాలు అయినాల ప్రత్యూషలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనకై యాదవులు ఉద్యమ బాట పట్టాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

యాదవులు.ఆత్మగౌరవం, అభివృద్ధి, అధికారం, రిజర్వేషన్లపై ఉద్యమబాట పట్టాలని భారత యాదవ సమితి (బివైఎస్) రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రములో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రూ.పదివేల కోట్లతో యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కులగణను చేపట్టి జనాభా దామాషా ప్రకారం యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇవ్వాలని, ప్రతి నియోజకవర్గానికి ఒక యాదవ హాస్టల్ నిర్మించాలని, గొర్ల కాపరులకు సంబంధించిన 559, 1016 జీవోలను అమలు చేసి గొర్లకు ఇన్సూరెన్స్, గొర్ల కాపరులకు ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదవులకు 1970 వరకు అమలులో ఉన్న ఎస్ఎన్టీ ( సెమీ నోమాడిక్ ట్రైబ్ ) రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈఅంశాలన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని, రిజర్వేషన్ సాధన కోసం జిల్లాలో ఉన్న యాదవులు పార్టీలకతీతంగా ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ యాదవ్, సరస్వతియాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనుయాదవ్, సంతోష్ యాదవ్, కార్తీక్ యాదవ్, నాని యాదవ్, సిద్దు యాదవ్, పెంటయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై విమర్శలు నీచమైన చర్య

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీల విమర్శలు నీచమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు లేతకరి రమ్యరాజబాబు అన్నారు. శనివారం మాట్లాడుతూ మహదేవ్‌పూర్ ఎంపీపీ అవిశ్వాసం నెగ్గితే డబ్బులు వస్తాయనే ఆశతో ఉన్నవారి ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలపై కోపం ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై చూపించడం నీచమైన చర్య అన్నారు. మీ దొంగ హామీలు ప్రజలకు అర్థమయ్యాయని రాబోయే ఎన్నికల్లో పుట్ట మధుకర్‌ను చిత్తుగా మహదేవ్‌పూర్ మండల ప్రజలు ఓడిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు లేతాకరి రమ్య రాజబాబు అన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88 వ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోదికు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు నేరెళ్ల జోసెఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలికల కళాశాల ఆవరణంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోతులపవన్, రాధిక,వైష్ణవి, జంపాల.రమేష్, పవన్, మేష్, గణేష్, సుస్మిత, లావణ్య, స్వప్న, సుమలతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా కంప్యూటర్ టేబుల్ బహుకరణ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి గ్రామానికి చెందిన జీడిపల్లి నర్సింగరావు-తిరుపతమ్మ దంపతులు బసవరాజు పల్లె పాఠశాలకు రూ.పదివే విలువ గలిగిన బీరువా, కంప్యూటర్ టేబుల్‌ను శనివారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకినపెల్లి సుధాకర్, గ్రామ సర్పంచ్ చెరుకు కుమారస్వామి గ్రామ విద్యాభిమానిన్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల గ్రామంలో ఇటీవలే మరణించిన రేణిగుంట్ల రామమ్మ గడ్డం హరీకృష్ణ, నాగుల రాధ, ఇప్పకాయల స్వామి, మండల కేంద్రంలో మోరే హంసరెడ్డి, చక్క సమ్మయ్య, బండారి అఖిల్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి శనివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపి నగదు ఆర్థిక సాయం అందజేశారు.ఆయన వెంట ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు ఉన్నారు.

# బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

### బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

బీసీలను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్‌లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బీసీ బంధు ఇస్తామని చెప్పి రూ.లక్ష కేవలం 14 కులాలకే పరిమితం చేస్తూ మిగతా 130 బీసీ కులాలకు అన్యాయం చేస్తుందన్నారు. బీసీ బంధు అంటే రూ.10 లక్షలు ఇస్తారని బీసీలంతా ఎదురు చూస్తుంటే కేవలం లక్ష రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలను దారుణమైన మోసం చేసిందన్నారు. లక్ష రూపాయల బీసీబంధు కోసం బీసీ సోదరులు అప్లై చేసుకోవాలంటే కఠినమైన నియమాలు పెట్టి అతి తక్కువ సమయంలో బీసీ సోదరులను అనేక బాధలకు ఈరాష్ట్ర ప్రభుత్వం గురిచేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీ కార్పొరేషన్ లోన్లు, నిరుద్యోగ యువతకు, లబ్ధిదారులకు ఇవ్వకుండా బీసీ యువత పట్ల చిన్నచూపు చూస్తూ ఆర్థికంగా దెబ్బతీసిందన్నారు. అన్నారు. అందుకే నిరసన దీక్ష చేపట్టామని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తుండడం వల్ల బీసీల ఓట్ల కోసమే ఈ లక్ష రూపాయల పథకాన్ని ముందుంచి ఓట్లు దండు



కోవాలని చూస్తుందన్నారు. తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో బీసీలకు ఎంతో అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బీసీలంతా ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్, బట్టు రవి, కంబాల రాజయ్య, మాచనివేని రవీందర్, మందల రఘునాథ్, అజ్మీర రాజ్‌నాయక్, వేషాల సత్యవతి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, చెక్క శంకర్, కంచెం నరసింహమూర్తి, గంగాధరి సమ్మయ్య, సామల మధుసూదన్, అజ్మీర సునీత, కడారి మాలతి, భాగ్య, మోతే రమేష్, శ్రీను అర్జున్, కార్తీక్, రఘు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్‌బాబు అంటేనే అభివృద్ధి ఒక రాజకీయ బ్రాండ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అంటేనే అభివృద్ధి అని శ్రీధర్‌బాబు అంటే ఒక నిజాయితీ ఒక రాజకీయ బ్రాండ్ అని మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు మంచినీళ్ళ దుర్గయ్య ఆకుతోట సుధాకర్, మడక తిరుమలప్రతాప్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు అంటేనే అభివద్ధి అని శ్రీధర్ బాబు అంటే ఒక నిజాయితీ ఒక రాజకీయ బ్రాండ్ అనే విషయం మా కంటే ఎక్కువ మీకు చాలా తెలుసని అధికార పార్టీ ఎంపీటీసీలను దృష్టిలో పెట్టుకొని అన్నారు. శ్రీధర్ బాబు మంథనికి ఎమ్మెల్యే అయి నాలుగేళ్లు కాదు 24 సంవత్సరాలు అవుతుంది ఏదో ఒక్కసారి మీ మట్టి తల్లి ఎమ్మెల్యే అయినంత మాత్రాన పెద్దగా అభివృద్ధి చేసింది ఏమీలేదని ఈ మంథని ప్రజలకు తెలుసన్నారు. అసెంబ్లీలో ఒక్కసారైనా అభివృద్ధి గురించి మాట్లాడినాడ మీ మట్టి తల్లి అసలు అభివృద్ధి మీకు తెలుసా మీ నాయకునికి తెలుసా ప్రజల సొమ్ము కోట్లుసంపాదించుకున్నా మీనాయకుడిని అడిగి తెలుసుకోండని శ్రీధర్ బాబు అంటే హి ఇస్ ఏ పొలిటికల్ బ్రాండ్ అని అన్నారు. అవును ప్రజలను మభ్య పెట్టేందుకే బహుజన వాదమని ఆస్తులు, అంతస్తులు సంపాదించి హత్యలు చేస్తూ వాటిని కప్పిపుచ్చుకోవడానికి ఇన్ని వేషాలు వేయడం, ప్రత్యేకంగా మేము ఇప్పుడు చెప్పక్కర్లేన్నారు. ఇప్పుడు అడుగుతున్నాం చల్ల రమణ తిరుపతయ్య అసలు మీ గతం మీరు గుర్తు చేసుకోండి. చల్ల తిరుపతయ్య ఒక్క చిన్న రూ.1500 జీతానికి స్కూల్లో ఉద్యోగం చేసేవారు అలాంటి మీరు శ్రీధర్ బాబు భిక్ష వలన ఇవ్వాల మీరు ఇన్ని పదవులు అనుభవిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించి ఆడబ్బు మదంతో మీరు శ్రీధర్ బాబు పై విమర్శిస్తారా రోజు ఉదయాన్నే లేచి శ్రీధర్ బాబు కి దండం పెట్టుకోండి పుణ్యం దొరుకుతుంది. గుళ్ళు గోపురాలు తిరిగితే పుణ్యం రాదు మీకు అన్నం పెట్టింది శ్రీధర్‌బాబుపై మీరు ఈరోజు విమర్శిస్తారా మీ గతం గుర్తుచేసుకోండి మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడి పరువు తీసుకోకండి జాగ్రత్త. ఎన్నటికైనా ఎప్పటికైనా మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోండి అని అన్నారు.


## పీఆర్‌సీ కమీషన్ వేసి ఐఆర్ వెంటనే ప్రకటించాలి



నవతెలంగాణ-ములుగు

పీఆర్సీ కమీషన్ వేసి ఐఆర్ వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు రావుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దీర్ఘకాలికంగా పెండింగ్ లో నున్న సమస్యల పరిష్కారం కోరుతూ యూఎస్‌పీసీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరానికి జిల్లా నాయకులు గన్ రెడ్డి ఆదిరెడ్డి, అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈధర్నా కార్యక్రమానికి రాష్ట్ర యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు రావుల రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో జె.వెంకటస్వామి, రవీందర్, సమ్మయ్యలు ప్రసంగించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ధర్నా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించి, యూఎస్‌పీసీ చేపట్టే పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ ధర్నా శిబిరంలో ఎం.వెంకటస్వామి, టి.లక్ష్మయ్య లక్ష్మీ నారాయణ, తిరుపతయ్య పాపారావు, శంకర్, పురుషోత్తం, నాగేశ్వర్ రావు, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీ కమిటీని వేసి సీపీఎస్ ను రద్దు చేయాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను సరికాదని, వెంటనే పీఆర్సీ కమిటీని వేసి, సీపీఎస్ ను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు యూఎస్‌పీసీ నాయకులు చేస్తున్న ధర్నాకు గండ్ర సత్యనారాయణ రావు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, బోనాల రాజమౌళి, నగునూరి రజినీకాంత్, తోట రంజిత్, చుంచుల మహేష్, బడితెల ప్రసాద్, బెంబడి సురేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు తిరుపతి, రాజ మల్లయ్య, సేవా నాయక్, లక్ష్మణ్,రమేష్ లతోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూములు అందించాలని నిరసన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూములను లబ్దిదారులకు అందించాలని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూములను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూములు నిర్మించి నిరూపయోగంగా ఉన్నాయన్నారు. దీంతో ఆ రూముల్లో అసంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇండ్లు నిర్మించి లబ్దిదారులను ఎంపిక చేయకపోవడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య నాయకులు మామిండ్ల మల్లికార్జున్ ఆరుముల్ల ఎల్లస్వామి పోశాల మహేష్, జోడు ప్రదీప్ దుర్గయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంటావార్పుతో ఎఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-ములుగు

సెకండ్ ఏఎన్ఎం ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఎనిమిదవ రోజు సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వంట వార్పు కార్యక్రమంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షురాలు కోడి సుజాత, సిలువేరు వజ్రలు మాట్లాడుతూ ఎగ్జామ్స్ తో సంబంధం లేకుండా 15 సంవత్సరాల సర్వీసు దృష్ట్యా మమ్మలందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతున్నామన్నారు. 50 సంవత్సరాలు దగ్గరికి వచ్చిన వారు కొంతమంది దాటిన వారు కొందరు అభ్యర్థ భావంలో ఇబ్బందుల గురవుతున్న దృష్ట్యా కొత్త నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూమెంట్ చేస్తామని, ప్రభుత్వం ప్రకటించినందున ఉన్న ఇబ్బందులను తొలగించి వెంటనే రెగ్యులర్ రైస్ చేసి మమ్మల్ని రక్షించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సూర్యకాంతం, పుణ్యవతి, పావని, సమ్మక్క, కవిత, లక్ష్మి , మమత, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, గంగమ్మ, శోభారాణి, స్వప్న, రజిత, సునీత, ఎల్లారీశ్వరి, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని రెండవ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష తొమ్మిదవ రోజు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి సామూహిక భోజనాలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం సంఘం నాయకులు కృష్ణవేణి, సరళ, లక్ష్మి, శోభలత, పద్మ , స్వాతి, శ్యామల, నాగరాణి , రజితలతో పాటు ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## దేశభక్తి ఉట్టిపడేలా జాతీయ జెండా ఎగురవేద్దాం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలోశనివారం స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవ్ 75 వారాల పాటు నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు ఆగస్టు 15తో ముగియనున్నాయని, చివరి కార్యక్రమంగా హర్‌ఘర్‌ఘర్ తిరంగ్ యాత్ర లో భాగంగా యువతకు జాతీయ జెండాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత భావం ఉట్టిపడేలా, స్వాతంత్ర్య వజ్రోత్సవ్ పోరాట వీరుల స్ఫూర్తిని రగిలించేలా యువతరం జాతీయ జెండాను ఇంటింటా ఎగురవేయాలన్నారు.దేశభక్తి పెంపొందించే కార్యక్రమంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా పండుగలో ఉత్సవంగా పాల్గొనడం పౌరుల విధి కావాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య, యువజన నాయకులు ఆన్కారి అనీల్, కదార్ల రాజు, పోత రమేష్, బుద్ధ మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకూడదనే డ్రైనేజీలు శుభ్రం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో లోతట్టు వాడల్లో డ్రైనేజీలు శుభ్రం చేసే పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ శ్రీపతిబాపు శనివారం తెలిపారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు రావద్దని, జీపి పారిశుధ్య విధుల్లో భాగంగా కాంట్రాక్ట్ కూలీలతో డ్రైనేజీల పూడికతీత పనులు కొనసాగుతున్నాయన్నారు. డ్రైనేజీ నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ ప్రయోగంతో దోమల వృద్ధిని అరికట్టేందుకు, డ్రైనేజీల్లో, రోడ్లపై గుంతల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కలుషితం కాని నీరు, కాచి చల్లార్చి వడపోసిన నీరు మాత్రమే తాగాలని, అనుమానితులు జ్వర పరీక్షలు చేసుకోవాలన్నారు.

## చలో హైదరాబాద్ కు తరలిన ఉద్యోగులు



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్సిపిఎస్‌ఈయు) ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సాకార సభ కార్యక్రమానికి ములుగు జిల్లా కేంద్రం నుండి సుమారు 200 మంది ఉద్యోగులు హైదరాబాద్ కు బయలుదేరి వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్సిపిఎస్‌ఈయు) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నవరం రవికాంత్ మంకిడి రవి ఆధ్వర్యంలో శనివారం భారీ ఎత్తున బస్సులు, కార్లలో బయలుదేరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాడి రవీందర్‌రెడ్డి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిరుప సతీష్ కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, టిఈఏ జిల్లా ఉపాధ్యక్షులు బోడ కుమార్, ఫార్మసీ ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధబోయిన వెంకట్, స్వామి, కాక సమ్మయ్య, మహేష్, వైనాల స్వామి, సోలం కృష్ణయ్య, సల్లూరి రమేష్‌బాబు, గౌరిశెట్టి శివప్రసాద్, కొడుకునూరి కిషోర్, రాజేందర్, యాసిన్, డోలి ప్రశాంత్, వివిధ మండలాల ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

## దూరవిద్య విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం తరఫున నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 31 తేదీ వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున ములుగు జిల్లాలోని చిరు ఉద్యోగులు అదేవిధంగా చదువుకోవాలని ఆసక్తి ఉండి రెగ్యులర్ పాఠశాల విధానంలో చదువుకునే అవకాశం లేని గృహిణిలులు, సాధారణ ప్రజానీకం ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎన్నెం విజయమ్మ శనివారం తెలిపారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్నవారు ఓపెన్ స్కూల్ సహాయ సమన్వయకులు శిరుప సతీష్ కుమార్ 9948427050 మొబైల్ నెంబర్‌లో తెలిపారు.

## పబ్లిక్ వాయిస్ ఫోరం వికారాబాద్ రూ.లక్ష ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎమ్మెల్యే సీతక్క పిలుపుతో పబ్లిక్ వాయిస్ ఫోరం వికారాబాద్ సభ్యులు శనివారం మండలంలోని ప్రాజెక్టు నగర్ లోని 80 కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి రూ.10,000, నీట మునిగిన ఇండ్లకు రూ.1000 చొప్పున వరద బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, గుండేబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, పబ్లిక్ వాయిస్ ఫోరమ్ సభ్యులు అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు వేణు, ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి అరుణ్, పట్టణ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, రాజు, నర్సింహులు, తేజ, యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెరువు కట్టకు తక్షణ మరమ్మత్తులు చేయాలి

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి ఉధృతికి గోరి కొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాక చెరువు కట్ట పూర్తిగా తెగిపోవడంతో చాపల పెంపకానికి వేసిన జాలికి మత్తడి వద్ద పేరుకుపోయిన నాచుకు మత్తడి వద్ద నీరు పోకుండా కావడం వలన చెరువు గండి పడి చెరువు తెగడం జరిగింది. దీనివల్ల రైతులకు నష్టం వాటిల్లింది 10 గ్రామాలకు నీరందించే పెద్ద చెరువు చెరువు విస్తీర్ణం 550 ఎకరాలు చెరువు ఆయకట్టు విస్తీర్ణం పంటలు పండించే విస్తీర్ణం 2500 వేల మంది రైతులు వేల మంది కూలీలు ఉపాధిని కోల్పోవడం జరిగింది. ప్రస్తుతం రైతులు, కూలీలు దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెరువు కట్ట పనులను ప్రారంభించాలని చెరువులో ఉన్న పూడిక తీయాలని సీపీఐ రైతు సంఘ జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమౌళి శనివారం బోయినపల్లి వినోద్ కుమార్‌కి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన వినోద్ కుమార్ డిస్టిక్ ఎస్ఈ తో మాట్లాడి చెరువు కట్టకు సంబంధించినటువంటి కట్ట మరమ్మత్తు, పూడిక తీయడం అంచనా వేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు రాజేందర్, దుప్పటి సాంబయ్య తదితరులు ఉన్నారు.

## రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముల్క లపల్లి ఎంపిటిసి చదువు రాంచంద్రారెడ్డి శనివారం ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డికి మొగుళ్ళపల్లిలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ ముల్కలపల్లి, బద్దంపల్లె, పోతుగల్లు గ్రామాల్లోని వాగు ఒడ్డున ఉన్న రైతులు మొత్తం వరి నాట్లు వేశారని, అధిక వర్షాల వరదల వలన వేసిన నాట్లు మొత్తం కొట్టుకుపోయి పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయని తెలిపారు. భూమి కోతకు గురై రైతులు ఆర్థికంగా ఒక ఎకరానికి 15 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి మొత్తం ఒక్కొక్క రైతు రూ.లక్ష నుండి రెండు లక్షల వరకు నష్టపోయారన్నారు. ప్రభుత్వ నుండి ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా వచ్చి రైతులకు భరోసా ఇవ్వలేదని వాపోయారు. వాగు పక్కన ఉన్న మొత్తం కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు కూలి కింద పడిపోయినాయని, రైతులకు ఇప్పటివరకు వాగుపక్కన ఉన్న పొలాలకు కరెంటు మరమ్మత్తులు చేయలేదన్నారు. ములకలపల్లి గ్రామంలో పెద్దమ్మ చెరువు, నల్లగుంట, పోతుగల్లు గ్రామంలో పెద్ద చెరువు తెగిపోయాయన్నారు. ములకలపల్లి కొరికిషాల రోడ్డు మొత్తం తెగిపోయిందని తాత్కాలిక మరమ్మత్తుల కొరకు సిడిఎఫ్ నిధుల నుండి డబ్బులు మంజూరు చేయించి మరమ్మత్తులు చేయించగలరని కోరారు. వ్యవసాయ అధికారులను, రెవెన్యూ, విద్యుత్ అధికారులను రైతులకు పూర్తిగా సహాయం చేసే విధంగా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేను ఎంపిటిసి కోరారు.

## పాఠశాలల ప్రహరీ గోడలను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల కురిసిన వర్షాలతో కూలిపోయిన ప్రభుత్వ పాఠశాలలో ప్రహరి గోడలను వెంటనే మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు అన్నారు శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెలుగు పాఠశాల, గిద్దముత్తారం, నవాబుపేట, గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల ప్రహరి గోడలు పూర్తిగా కూలిపోయి విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సంబంధిత ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించి నిధులు కేటాయించిమరమ్మతులు చేపట్టాలని నేరేళ్ల ఓదెలు డిమాండ్ చేశారు.

## ఉమ్మడి జిల్లా గౌడ సంఘం జేపీసీ ఉపాధ్యక్షులుగా బిక్షపతి గౌడ్

**నవతెలంగాణ-ములుగు**



ఉమ్మడి జిల్లా గౌడ సంఘం జేపీసీ వైస్ చైర్మన్‌గా ముంజల బిక్షపతి గౌడ్‌ను నియమించి ఉత్తర్వులు జారీ చేసినట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా జేపీసీ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్ తెలిపారు. శనివారం రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ముంజల బిక్షపతి గౌడ్ రాజకీయాలకతీతంగా గౌడుల సమస్యలపైన ఏపార్టీకి గౌడులను తాకట్టు పెట్టకుండాగౌడు జాతిని తాకట్టు పెట్టకుండా రాజకీయాల కతీతంగా ఉద్యమాలు నిర్వహిస్తు, నిస్వార్ధంగా నీతి నిజాయితీగా జాతి కోసం పనిచేస్తున్నందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు బైరి రవికృష్ణ గౌడ్ తెలిపారు. అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నాకు నా మీద నమ్మకంతో వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్‌గా నియమించినందుకు బైరి రవికృష్ణ గౌడ్‌కు, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ చిర్ర రాజు గౌడ్‌కు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్‌కు, పెద్ది వెంకట్ నారాయణ గౌడ్‌కు, ఉమ్మడి వరంగల్ జిల్లా జేపీసీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు ఉద్యమాభి వందనాలు తెలిపారు. ఎంతోమంది జాతి అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని, మా ప్రాణాలకు గ్యారెంటీ లేదని, అన్ని వృత్తుల కంటే మా వృత్తి ప్రమాదకరమైనది. సెప్టెంబర్ 4న గౌడుల సమస్యల పైన కలెక్టర్ కార్యాలయం ముందు జేపీసీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహిస్తున్నానని ముంజల బిక్షపతి గౌడ్ ప్రకటించారు.

## ఉపాధ్యాయుడిని పరామర్శించిన గోవింద్ నాయక్

**నవతెలంగాణ-ములుగు**



హన్మకొండ అరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంకిడి బుచ్చయ్యను శనివారం గ్రంథలాయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఏటూరునాగారం బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కునూరు మహేష్ గౌడ్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదేం కృష్ణ ప్రసాద్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పోడెం శోభన్, కొమరం నర్సయ్యలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని బుచ్చయ్య భార్య మంకిడి నర్సమ్మను అడిగిన తెలుసుకున్నారు. బుచ్చయ్య ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరారు.

## దశ దిన కర్మకు హాజరైన జెడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి

**నవతెలంగాణ-తాడ్వాయి**



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కొప్పుల దళిత్ ఇటీవలే మరణించిగా దశదినకర్మకు శనివారం ములుగు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఆత్మ చైర్మన్ రమణయ్య, డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మండల మహిళల అధ్యక్షులు,సర్పంచ్లు ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ సొసైటిల డైరెక్టర్లు, యూవజన విభాగం అధ్యక్షులు, గ్రామకమిటి అధ్యక్షులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బొచ్చు సమ్మయ్యకు ఘన నివాళులు

**నవతెలంగాణ-ములుగు**

జిల్లాలోని ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన దివంగత ఉపాధ్యాయులు బొచ్చు సమ్మయ్యకు సామాజిక ఉద్యోగుల న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎట్టి వెంకన్న, సామాజిక మహిళా న్యాయ వేదిక, జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, ఆమె భర్త ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపాటు జిటిటియు రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల కొమురయ్య లు శనివారం దివంగత ఉపాధ్యాయులు బొచ్చు సమ్మయ్య సంవత్సరీకం కార్యక్రమానికి హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు స్నేహశీలి మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు.అతని మధుర జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బొచ్చు యుగేందర్, బొచ్చు ధర్మేంద్రర్, పెండ్యాల మల్లయ్య, దుప్పటి సదయ్య, ఇర్పా ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



మండలంలోని పసర గ్రామ పంచాయితీ మొద్దులగుడెం గ్రామంలో ఇటీవల షాట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైన ఇస్లావత్ బుజ్జమ్మకి శనివారం బంజారా ఉద్యోగ, బంజారా కుల సంఘం తరపున హెచ్‌పీ గ్యాస్ కనెక్షన్ అలాగే సిలిండర్, నిత్యావసర సరుకులను, పది వేల రూపాయల విలువ చేసే సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్యా సక నాయక్, మున్నా నాయక్, బాబురావు నాయక్, ఇరు నాయక్, రాజన్న నాయక్, జంపయ్య నాయక్, పున్నం నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-నెక్కొండ**

మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామపంచాయతీలో చంద్రయ్య కొన్ని సంవత్సరాలుగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తోటి గ్రామపంచాయతీ సిబ్బంది వాళ్ల కుటుంబానికి ఆర్థికంగా 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు దళిత కార్మికులే. అన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి తోటి గ్రామపంచాయతీ సిబ్బందికి ఆర్థికంగా సాయం అందించి మానవత్వం చూపెట్టడం జరిగిందని మండల ఆధ్యక్షుడు భూక్యా నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఐదునూరి సాయిలు వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, కిషోర్, కృష్ణ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాథల బంగారు భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం

### సీఎం కేసీఆర్ ఆదేశాలతో విశాఖపట్నంలోని ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ సందర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్, అధికారులు

**నవతెలంగాణ- ములుగు**

అనాథల బంగారు భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశుసంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం విశాఖపట్నంలోని భీమునిపట్నం వద్ద గల ఎస్ఓఎస్ విలేజ్‌ను, సీఎంవో ప్రధాన కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం కార్యాలయ ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హెలీకేరి, హానుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్నేహ శబరీష్ జీహెచ్ఎంసీకి అడిషనల్ కమిషనర్ ఇతర అధికారులతో కలసి మంత్రి సత్యవతి రాథోడ్ సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ అనాథలను రాష్ట్ర ప్రభుత్వం హక్కున చేర్చుకుంటుందని, మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. వారిని అనాథలుగా కాకుండా రాష్ట్ర పిల్లలుగా భావిస్తామని చెప్పారు. వారి బంగారు భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సబ్ కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. వారు భవిష్యత్‌లో స్థిర పడే విధంగా, వారు ఓ కుటుంబాన్ని ఏర్పరచుకునే వరకు వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారి భవిష్యత్




అంధకారంగా మారకుండా విద్యా, ఉద్యోగం, ఉపాధి, కుటుంబం ఇలా వారు ఏర్పటు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. విశాఖలో పట్నంలోని ఎస్వీఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో ఆశ్రయం పొందుతున్న చిన్నారుల సమస్యలను తెలుసుకునేందుకు సబ్‌కమిటీ సభ్యులు సమావేశమయ్యారు.

# మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలి

### ఏకు శంకర్ మాదిగ, నెమలి నరసయ్య మాదిగ

**నవతెలంగాణ-ములుగు**

రాబోయే రోజుల్లో 30 లక్షల మందితో జరిగే మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కో ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు. ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా బహిరంగ సభ సన్నాహక ప్రచార సభ శనివారం ములుగు మండలం మదనపల్లి,జంగాలపల్లి గ్రామంలో ఎంఎస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాటి రవీందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ ప్రచార సభలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా కో ఇన్చార్జ్ ఏకు శంకర్ మాదిగ,మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంఈఎఫ్)ములుగు జిల్లా సమన్వయకర్త, కోఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగలు మాదిగ రక్త బంధువులను ఉద్దేశించి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈరోజు ప్రతి మాదిగ పల్లెలో ఈ యొక్క ప్రచార సభలు నిర్వహిస్తూ మాదిగలను సంఘటితం చేస్తూ రాబోయే రోజుల్లో 30 లక్షల మాదిగలతో మాదిగల విశ్వరూప మహా భహిరంగ సభను విజయవంతం చేయాలని ఆశయంతో గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం 29 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఏకైక లక్ష్యంగా ఉద్యమంలో ముందుకు సాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అనగారిన వర్గాల పక్షాన పోరాటం చేస్తు ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటూ ఈరోజు అనాథ పి



ల్లలని ఆదుకునే విషయంలో ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతూ నిరసన దీక్షలు చేస్తూ ప్రభుత్వమే అనాథ పిల్లల ఆదుకోవాలని కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గత ఐదారు నెలలుగా అనాధ పిల్లల పక్షాన ఉద్యమాలు నడిపిస్తూ మరొకసారి రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కేటీఅర్, మంత్రివర్గ సంఘంని ఆదేశించినట్టుగా నామ మాత్రపు ప్రకటన చేశారన్నారు. తక్షణమే అనాధ పిల్లలకి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ అలాగే కేంద్రం ఇచ్చిన హామీని మాదిగల పట్ల బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని మాదిగల పక్షాన వర్గీకరణకు సానుకూలంగా స్పందించకపోతే ఏ ఒక్క బీజేపీ కార్యకర్తను కూడా గ్రామాల్లోకి మాదిగల పల్లెలకు రానివ్వమని హెచ్చరిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ మాదిగ, ఏంఎస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ నేత జన్ను రవిమాదిగతో పాటు మదనపల్లి, జంగాలపల్లి గ్రామంలోని మాదిగ రక్త బంధువులందరు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-పర్వతగిరి**

పర్వతగిరి నూతన తహశీల్దారుగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన విజయ్ సాగర్‌ను శనివారం బిఆర్ఎస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎలాంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, డైరెక్టర్ ఏకాంతం,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, చీమల బిక్షపతి, జంగిలి బాబు, రామ్మోహన్, బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీరోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని అనంతారం నుండి సంగెం మండలం లోహిత వరకు, అనంతారం నుండి నల్లబెల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను స్థానిక అనంతారం గ్రామ ప్రజలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే రమేష్ వారికి పూర్తి హామీ ఇవ్వడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటి దేవేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుల సంఘాల పటిష్టత కోసమే కమ్యూనిటీ భవనాలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కుల సంఘాల పటిష్టత కోసమే కమ్యూనిటీ భవనాల నిర్మాణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్య సమాజం, పద్మశాలి సేవా సంఘం కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సీడీఎఫ్ ఫండ్ ద్వారా రూ.5 లక్షల చొప్పున ప్రొసిడింగ్ కాపీలను శనివారం ఎమ్మెల్యే రమేష్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతనే కుల సంఘాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయా కుల సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, ఆర్యసమాజ్ ప్రతినిధులు పోలం రవీందర్, శీలం వెంకటస్వామి, గడ్డం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పాలాభిషేకం

**నవతెలంగాణ-నడికూడ**

పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నుండి నార్లపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయుటకు సీఎం కేసీఆర్‌తో రూ.25 కోట్లు మంజూరీ చేయించిన సందర్భంగా మల్లక్కపేటస్టేజి వద్ద రాయపర్తి, పులిగిల్ల, చర్లపల్లి, నార్లాపూర్ గ్రామాల్లో కెసిఆర్, కేటీఆర్, చల్లా ధర్మారెడ్డిల చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పీటిసి కోడెపాక సుమలత కరుణాకర్, వైస్‌ఎంపీపీ చందా కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సాంబశివరెడ్డి, భీముడి నాగిరెడ్డి, నందికొండ జైపాల్‌రెడ్డి, పాడిప్రతాపరెడ్డి, తిరుపతి రెడ్డి, ఐదు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్లు, వార్డ్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మించాలని వినతి

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రంలోని ఖబ్రస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పర్వతగిరి ముస్లింలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు,ఎంపిటిసి మాడుగుల రాజు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, గౌస్ పాషా,అఫ్జల్ పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ కష్టాలు..!

## తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు, రైతులు

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు

**నవతెలంగాణ-బయ్యారం**

విద్యుత్ అప్రకటిత కోతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంటు కోతలతో ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ అప్రకటిత కరెంటు కోతల వల్ల మండల కేంద్రంతో పాటు, ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా గంటల పాటు కరెంటు కోతలు విధిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతుల పొలాల్లోని స్తంభాలు విరిగిపోవడం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మలు పాడైపోవడం జరిగింది. దీంతో రైతులు కరెంటు సప్లై లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించడంతో ఇదే అదునుగా భావించిన విద్యుత్ ఎలక్ట్రీషన్స్ రైతులను దోచుకుంటున్నారు.

### అదనపు వినియోగం పేరుతో బాదుడు...

సప్లయికి మించి విద్యుత్ వినియోగం పెరుగడంతో ఎన్పీడీసీఎల్ అధికారులు అప్రకటిత కోతలను విధిస్తున్నారు. కోతలు లేవని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో మరమ్మతుల పేరిట మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని రంగాలకు ఇస్తున్న కరెంటు సరఫరాలో ఏదో ఒక సాకుతో కోతలు విధిస్తున్నారు.

### రోజుకో సాకుతో సరఫరా కోతలు...

వ్యవసాయ, పరిశ్రమలు, గృహాలు, కమర్షియల్ సర్వీసులకు కరెంట్ సరఫరా రోజుకో సాకుతో సరఫరా కోతలు విధిస్తున్నారు. సబ్ స్టేషన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, స్తంభాల ఏర్పాటు, లూజ్ వైర్ల మరమ్మతులు అంటూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. విద్యుత్ బిల్లులు మాత్రం ఎప్పుడు వచ్చే వాటి కన్నా ఎక్కువ రావడంతో వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. గట్టిగా గాలి వీచినా, ఇతర ఏ వైనా రిపేర్లు వచ్చినా కోతలు అదనంగా ఉంటాయి. గ్రామాలు, పట్టణాల్లో సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో ప్రధానంగా విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి సమయం కేటాయించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పనులు గుర్తించి యుద్ధ ప్రాతిపదికన జారీ చేశారు. అప్పట్లో చేసిన మరమ్మతులు తాత్కాలికంగానే పని చేశాయి. నిత్యం ఏదో ఒక కారణంతో గంటల తరబడి కరెంట్ సరఫరాలో కోత విధించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఫీడర్ అయినా, పెద్ద ఫీడర్ అయినా అన్ని సర్వీసులకు విద్యుత్ సరఫరా కోతలు విధిస్తున్నారు.

### మోత మోగుతున్న బిల్లులు...

కరెంటు కష్టాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఓవైపు కరెంటు కోతలు.. మరోవైపు అదనపు వినియోగం పేరుతో వినియోగించిన కరెంటు చార్జీలకు బదులు మూడింతలు బిల్లులు పంపిస్తుండడంతో వినియోగదారులు షాక్ కు గురవుతున్నారు. గతంలో అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ (ఏఎస్డీ) పేరుతో అదనంగా డిపాజిట్ ను కట్టించుకున్న ఎన్పీడీసీఎల్ ఇప్పుడు అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్ (ఏసీడీ) పేరుతో మళ్లీ బిల్లులు పంపిస్తోంది.

### కరెంట్ కష్టాలు...రైతులకు తప్పని తిప్పలు...

మండలంలో అన్నదాతకు కరెంట్ కష్టాలు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్తున్నా, వాస్తవంగా అలాంటి పరిస్థితి లేదు. కేవలం 7, 8 గంటలే కరెంట్ వస్తుండడంతో ఆది కూడా ఏ సమయంలో వస్తుందో తెలియని పరిస్థితుల్లో రైతులు తిప్పలు పడుతున్నారు. పొలాలకు నీరందక పనులు సాగడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలోనే కరెంటు కోతలు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. మండలంలో సుమారు 17 వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు.

### సాగునీరు సరఫరాకు తీవ్ర అంతరాయం...

వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుండగా.. రోజుకి కనీసం 8 గంటలు కూడా సప్లై కావడం లేదని రైతులు చెబుతున్నారు. అది కూడా ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక పారిన మడినే మళ్లీ పారించాల్సి వస్తుందని వాపోతున్నారు. నీళ్లున్నా కరెంటు కోతలతో పొలాలు పారడం లేదు. వరి పొలాల్లో నీళ్ల తగ్గి బీటలు వారుతున్నాయి. ఎండలు ముదరక ముందే పరిస్థితి ఇలా ఉంటే, ఎండా కాలంలో భూగర్భ జలాలు తగ్గితే, వచ్చీ పోయే కరెంటుతో పరిస్థితి ఏమిటోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ఇచ్చే కరెంటు సరిగ్గా ఇస్తే చాలు...

కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక, ఎండలూ పెరుగుతుండడంతో పారిన మడే మళ్లీ పారుతోంది. వ్యవసాయానికి 24 గంటలు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. కనీసం ఇచ్చే కరెంట్ సరిగ్గా ఇస్తే బాగుంటుందని రైతులు కోరుకుంటున్నారు.

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం : నంబూరి మధు (రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు)



అప్రకటిత కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గృహాలకు ఇచ్చే కరెంటుతో పాటు, వ్యవసాయానికి రైతులకు ఇస్తున్న కరెంటును కూడా అప్రకటితంగా కోతలు విధిస్తున్నారు. దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడవలసిన సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలో విద్యుత్ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా నడుస్తుంది. సంబంధిత అధికారులు స్పందించకుండా కాంట్రాక్ట్ ఉద్యోగస్తులతో పనులు చేయిస్తూ రైతులకు వద్ద నుంచి డబ్బులు దండు కుంటున్నారు. కరెంటు కోతలపై ప్రజలు, రైతులకు ఎటు వంటి సమాచారం, సమాధానం ఇవ్వడం లేదు. రైతుల యొక్క వ్యవసాయ విద్యుత్ సమస్యలు ఏర్పడినప్పుడు సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ప్రైవేట్ విద్యుత్ ఎలక్ట్రీషన్లను రైతులు ఆశ్రయించడంతో డబ్బులు దండుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ కోతలు విధించకుండా విద్యుత్ సరఫరా చేయాలి.

### పంటలు ఎండిపోతున్నాయి : తిరుపతి రావు, మండల రైతు



వ్యవసాయ విద్యుత్ కోతల వల్ల వేసిన పంటలు ఎండిపోతున్నాయి. రైతాంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదు. విద్యుత్ సరఫరా తీవ్ర కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ కోతల వల్ల పారిన మడ్లు మళ్ళీ పారుతూ రోజుకు ఒక్క మడికట్టు కూడా పారడం లేదు. నీరు అందక పంట పొలాలు ఎండిపోయే దుస్థితి నెలకొంది.

### పై నుంచి కోతలు విధిస్తున్నారు : సుమన్, ఏఈ, కొత్తపేట

మండలంలో అగ్రికల్చర్ కు కరెంటు సప్లై ఇచ్చే సమయానికి సంబంధించిన షెడ్యూల్ ఇవ్వలేదు. పంటలు ఎండిపోకుండా కరెంట్ సప్లై చేస్తాం. గత రెండు రోజులు పై నుంచి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇప్పటి నుండి మండలంలో కరెంట్ సమస్య లేకుండా చూస్తున్నాం.

## లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే లైన్ పై సిబ్బందికి శిక్షణ

**నవతెలంగాణ-మట్టెవాడ**

15 రోజులపాటు నిర్వహించే లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే లెన్స్ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేలెన్సు ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలోని వైద్యాధికారులకు హెల్త్అండ్ వెల్నెస్ వైద్యాధికారులు, పీహెచ్సీ నోడల్ పర్సన్లకు శిక్షణ కార్యక్రమం డీఎంహెచ్ఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. లెప్రసీ అండ్ఎయిడ్స్ జిల్లాలోని లెప్రసీ వ్యాధి గణాంకాలను వ్యాధి నిర్మూలనలో తీసుకోవలసిన చర్యలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వైద్యాధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేలెన్సు కార్యక్రమం ఆగస్టు 16 నుండి 31 వరకు నిర్వహించబడుతుందని కావున వైద్య,ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు చేపడుతున్న సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి మనిషిని పరీక్షించి వ్యాధి లక్షణాలు ఉన్న వారి శరీరంపై తెల్లని, ఎర్రని రాగి రంగు గల మచ్చలు, మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దు బారిపోవడం, ముఖం పైన నూనె పోసినట్లు మెరుస్తూ ఉండడం, తమ్మెలులావుఎక్కడం, దద్దుర్లు రావడం, అరికాళ్లు, అరిచేతుల్లో తిమ్మిర్లు రావడం, కనురెప్పలు సరిగా మూసుకోకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తే వారికి వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులచే పరీక్షలు చేయించి వారికి తగిన చికిత్స అందించాలన్నారు. అంతేకాకుండా మిగతా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు భంగం వాటిల్లకుండా ఈ సర్వేలెన్సును పూర్తి చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యాకూబ్ పాషా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేస్తున్నప్పుడు లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించాలని లెప్రసీ వ్యాధిగ్రస్తులకు వేడి, శీతల స్థితిగతులను గుర్తించలేరు కాబట్టి వారిని వేడి ప్రదేశాలకు దూరంగా ఉండేటట్లు అవగాహన కల్పించాలని అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ రోజు రాత్రి సమయంలో లెప్రసీ వ్యాధి వలన ఏర్పడిన పుండ్లు మొదలగు వాటిపై సబ్బుతో శుభ్రముపరచుకొని లేపనం పూసు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ఓ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, హెచ్ ఈఈఓ సందేల శ్రీనివాస్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అర్బన్ హెల్త్ సెంటర్ల, వైద్యాధికారులు, మాధవరెడ్డి, డిపిఎంఓలు సతీష్ రెడ్డి, కొమురయ్య, రవీంద్ర, గోపాల్ రెడ్డి,ప్రభాకర్, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ బిల్డింగ్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని రావూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న మహిళా బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని శనివారం వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పచ్చనిచెట్లే మానవాళికి జీవనాధారం

**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని కౌకొండ గ్రామంలో వెయ్యి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఎంపీటీసీ మేకల సతీష్, ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి ప్రారంభించి మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 6 మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పచ్చని చెట్లే ప్రగతికి ఆయువు పట్టని అలాంటి చెట్లను రక్షించుకుంటే మానవాళికి ఎంతో ఆరోగ్యదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అలాగే అంగన్వాడీ టీచర్లు కవ్మూన్, శ్రీలత, అరుణ, స్వరూప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం గనకరాలు శారదను తొలగించాలి సంఘం భవనం ఎదుట మహిళల నిరసన

**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామ ఆదర్శ పొదుపు సంఘం ఘనకురాలు మాడిశెట్టి శారదను తొలగించాలని కోరుతూ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున సంఘం కార్యాలయం ఎదుట శనివారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో సంఘం అధ్యక్షురాలు రావుల కృష్ణవేణి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించి గతంలో గణకురాలిగా విధులు నిర్వహించిన మాడిశెట్టి శారద వేరొక చోటుకు బదిలీ అయి వెళ్లడం జరిగింది. అక్కడ ఆమె విధులు సరిగ్గా నిర్వహించకపోవడంతో ఇబ్బందులు తలెత్తగా తిరిగి సంఘానికి ఇలాంటి సమాచారం ఇవ్వకుండా గణకురాలిగా వ్యవహరించడం జరుగుతుందని. గతంలో అట్టి స్థానం కాశీ అవ్వడంతో సంఘం సభ్యులు ఘనకురాలి స్థానానికి పదిమంది దరఖాస్తు చేసుకున్నారు. సంగం తీర్మానం ప్రకారం రాజీనామా చేసి వెళ్లిన మాడిశెట్టి శారద తిరిగి సంఘంలో ఘనకు రాలిగా వ్యవహరించడం సరికాదని సంఘం సభ్యులు సిడిఎఫ్ అధికారులకు వినతి పత్రం అందజేయగా, శారద కొంతమంది సభ్యులపై దాడి చేసి కొట్టారు. సిడిఎఫ్ అధికారులకు నూతన ఘనకురాలిని నియమించాలని కోరినప్పటికీ సభ్యుల విన్నపాన్ని లెక్కచేయకుండా ఉన్నతాధికారులు సైతం శారదను తిరిగి నియమించడానికి వ్యతిరేకంగా సంఘం కార్యాలయం ఎదుట నిరసన చేపట్టడం జరిగిందన్నారు. సంఘానికి రాజీనామా చేసిన శారదాను ఘనకురాలిగా తొలగించాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కృష్ణవేణి, ఉపాధ్యక్షులు మహాలక్ష్మి, పాలకవర్గ సభ్యులు రమాదేవి రజిత, వరలక్ష్మీ లావణ్య, రజిత, కల్పనా, మంజుల, జ్యోతి, రాధిక మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ

**నవతెలంగాణ-తాడ్వాయి**

ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు కుంట తెగిపోయి, వాగు పొంగి పొరలి కొట్టుకొని పోయి ఇండ్లు కూలిపోయి నిస్సహాయులైన కాల్వపల్లి గ్రామాన్ని దివంగత మాజీ మంత్రి అజ్మీర చందులాల్ తనయుడు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి పరిశీలించారు. కాల్వపల్లి లో ఇటీవల మతి చెందిన కొప్పుల కష్టారావు కుమారుడు, కొప్పుల దళిత్ అనే యువకుని దశదినకర్మకు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. అనంతరం వరద ఉధతికి నిస్సహాయులైన 96 పేద కుటుంబాల ప్రజలకు దుస్తులుతోపాటు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారని, ఇదిప్రజల ప్రభుత్వం అని తప్పకుండా వరద బాధితులు అందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కాల్వపల్లి సమస్యను ప్రభుత్వ పెద్దల దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ ఎంపిటిసి కుక్కల శ్రీను, మాజీ మండల అధ్యక్షుడు బందారు చంద్రయ్య, నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, ఆలేటి జైపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి,ఎనిగంటి భద్రయ్య, పీరీల చలమయ్య, పీరీల నరేష్, చంగల్వ సుభాష్, కల్వచర్ల సంపత్, గండ్రకోట సుధీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి

**నవతెలంగాణ-ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ అధ్యర్యంలో శనివారం టీఎస్పీఎస్సీ నిర్వహించే గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని, నిరుద్యోగుల పక్షాన, శాంతియుత సత్యాగ్రహ దీక్షకు చేస్తున్న, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (విఆర్ఎస్)ని ముందస్తు హౌజ్ అరెస్టును ఖండిస్తూ, బీఎస్పీ జిల్లా కమిటీ అధ్వర్యంలో స్థానిక బస్టాండు ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, శాంతియుతంగా దీక్ష నిర్వహించి, బస్టాండు నుండి మసీదు సెంటర్ వారు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి వేరబోయిన రాజేందర్ ముదిరాజ్, జిల్లా కో ఆర్డినేటర్ మైస సతీశ్ లు మాట్లాడుతూ నీరు, నియామకాలు, నిధుల కోసం 1360 మంది విద్యార్థులు బలిదానం చేసి తెలంగాణ రాష్ట్రం సాధిస్తే, వచ్చిన తెలంగాణలో కేసీఆర్, నిరుద్యోగ విద్యార్థి వ్యతిరేఖ, విధానాలు అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం ఒక్క ఆగస్టు నెలలోనే 21 రకాల ఉద్యోగ పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా, రాబోయే ఎన్నికల్లో అధికారం రావాలనే తాపత్రయం తప్పు, మరొకటి కాదని అన్నారు. గడిచిన 10 సం రాలలో లేని తొందర ఎందుకని, దాదాపు 6 లక్షల, గ్రూప్-2 నిరుద్యోగ అభ్యర్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి కి నిదర్శమన్నారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి అని శాంతి యుత సత్యాగ్రహ దీక్ష చేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ని అక్రమంగా హౌజ్ అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నారు. నాడు గ్రూప్-1 లీకేజీకి వ్యతిరేకంగా, ఆమరణ దీక్ష చేసిన ప్రవీణ్ కుమార్, నేడు గ్రూప్-2 అభ్యర్థుల కోసం పోరాటం చేస్తుంటే కేసులకు భయపడే వ్యక్తి కాదు ప్రవీణ్ కుమార్ నిరుద్యోగుల అండ,ప్రశ్నించే గొంతుక అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వర్మ, అసెంబ్లీ ఇంచార్జి గద్దం బిక్షపతి గౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు వీరస్వామి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎండి సలీమ్,అసెంబ్లీ నాయకులు పవన్ కళ్యాణ్, శ్రీకాంత్లు, మంగపేట మండల అధ్యక్షుడు మురళీ గౌడ్, ములుగు అధ్యక్షుడు రమేష్, తాడ్వాయి అధ్యక్షుడు రాజబాబు, ఏటూరు నాగారం అధ్యక్షుడు రాజు, నాయకులు శ్రీకాంత్, రాకేష్, హరీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.